అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శనివారం 25 మార్చి 2023

ధర్మభిక్షం వర్ధంతిని జయప్రదం చేయండి

- సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ -సూర్యాపేటకలెక్టరేట్

ఈనెల 26న స్వాతంత్ర్య సమరయోధులు,తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ ఎంపీ అమరజీవి బొమ్మగాని ధర్మభిక్షం 12వ వర్ధంతిని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మభిక్షం భవనంలో పట్టణ కార్యవర్గం చామల అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజాసేవ ధ్యేయంగా జీవితకాలమంతా కార్మికుల, కర్షకుల పేద ప్రజల అభ్యున్నతి కోసం పనిచేసి ప్రతి ఒక్కరి మనసులో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి బొమ్మగాని ధర్మభిక్షం అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, బొమ్మగాని శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్ గోపగాని రవికుమార్, రేగటి లింగయ్య, దీకొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నాగులు మరణం తీరని లోటు

నవతెలంగాణ-పాలకీడు

జాన్పాడు దర్గా కల్మెట్ తండా గ్రామానికి చెందిన బాణావత్ నాగులు మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి తెలిపారు. మృతదేహాన్ని శుక్రవారం అంజిరెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగులు కుటుంబానికి బీఆర్ఎస్ ఎప్పుడు అండగా ఉంటుందని, వారి కుటుంబానికి హామీ ఇచ్చి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ యెరెడ్ల సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ బాణావత్ విజయ వెంకటి, గ్రామశాఖ అధ్యక్షులు భూక్యా రాజశేఖర్, మండల నాయకులు రూపావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ ప్రాంతాల్లో వలసకు అడ్డుకట్ట వేసి, ఉపాధి కల్పనతో సామాజిక భద్రత కల్పించేందుకు ఉద్దేశించినదే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం. దారిద్ర్య రేఖకు దిగువనున్న పేదలకు ఆసరాగా ఉంటూ వస్తున్న ఈ చట్టానికికి కేంద్రంలోని మోడీ సర్కారు సమాధి కట్టేందుకు కుట్ర చేస్తున్నది. పల్లెల్లో జరుగుతున్న పనులకు ఆంక్షలతో ఆటంకం కలిగిస్తూ, నిబంధనల పేరుతో నిర్వీర్యం చేయాలని చూస్తున్నది. గ్రామాల్లో ప్రస్తుతం 50 రకాల పనులకు అనుమతి ఉండగా, ఇకపై 20 మాత్రమే చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా హుకూం జారీ చేసింది. ఆ పనులకు మాత్రమే బిల్లులు వచ్చేలా ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేసింది. ఆగస్టు ఒకటి నుంచి అమల్లోకి రానున్న కొత్త నిబంధనలు జిల్లావ్యాప్తంగా మూడున్నర లక్షల మంది ఉపాధిని దెబ్బతీయనున్నాయి. కేంద్రం తీరుపై గ్రామీణ ప్రాంతాల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతుండగా, పేదోళ్ల పొట్టగొట్టే కొత్త నిబంధనలను వెనక్కి తీసుకోవాలని సర్పంచులు, కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

ఉపాధికి..సమాధి..!

- కూలీల కడుపుకొట్టే కుట్ర
- పల్లెల అభివృద్ధిపై కేంద్రం కంటగింపు
- పనులు జరుగకుండా ఆటంకపరిచే ఎత్తుగడ
- 20 పనులకే పరిమితం చేస్తూ జీఓ
- ఇప్పటిదాకా 50 రకాల పనులకు అవకాశం
- జిల్లాలో 9లక్షల24 వేల 947 మంది కూలీలపై ప్రభావం
- వేసవి అదనపు కూలికీ మంగళం
- మోడీ సర్కారుపై సర్పంచులు, కూలీల మండిపాటు

నవతెలంగాణ- నల్లగొండ

జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. పథకాన్ని కుదించేందుకు పన్నాగాలు పన్నుతున్నది. ఇందులో భాగంగా రాష్ట్రానికి దక్కే ప్రయోజనాలకు కోత పెడుతున్నది. గ్రామాల్లో జరిగే పనులకు ఆటంకం కలిగించే ఎత్తుగడ.. పల్లెల్లో అభివృద్ధికి కత్తెర వేసే దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నది. కార్మికులు పొట్ట కొట్టేందుకు ప్లాన్ చేస్తున్నది. ఇప్పుడున్న రూల్స్ కాదని.. ఒక్కో గ్రామంలో 20 పనులు మాత్రమే చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు సైతం జారీ చేసింది. ఇందుకోసం ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ కూడా తయారు చేసింది. ఫలితంగా గ్రామాల్లో అనేక రకాల పనులు నెమ్మదించనుండగా మరికొన్ని గ్రామాల్లో ఆగిపోనున్నాయి. గతంలో మాదిరిగా ఇక నుంచి ఒకేసారి అన్ని పనులు చేయడానికి వీలుండదు. ఒకదాని తర్వాత ఒకటి చేసుకోవాల్సిన పరిస్థితి. మరోవైపు పనులు లేక గ్రామాల్లో ఉపాధికి కూడా గండి పడనుంది. అంతిమంగా పేదోడి పొట్టగొట్టి, బతుకులు ఆగం చేయనుంది. కేంద్రం ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నదని, వెంటనే ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలనిదాంతో సర్పంచులు, కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రస్తుతం ఒక్కో గ్రామంలో 40కి పైగా పనులు..

ఉపాధి హామీ చట్టం కింద వివిధ రకాల పనులు చేపడుతుంటారు. ఈ పనులు రైతులు, స్థానికులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఏటా గ్రామ సభలు నిర్వహిస్తూ అవసరమయ్యే పనులు, ఖర్చును ముందుగానే అంచనా వేస్తారు. ఈవిధంగా గ్రామాల్లో ఎన్ని పనులైనా చేసుకోవడానికైనా వెసులుబాటు ఉన్నది. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 844 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఒక్కో గ్రామంలో 40 నుంచి 50 రకాల పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను ఏ, బీ, సీ, డీ కేటగిరీలుగా విభజిస్తారు. ఏ కేటగిరీ కింద నేషనల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ వర్క్స్, 'బీ'లో వ్యక్తిగత పనులు, 'సీ'లో కామన్ వర్క్స్, డీ కేటగిరీ కింద రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులు జరుగుతుంటాయి. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా మొత్తం 1400 పనులు నడుస్తున్నాయి.

ఇక నుంచి 20 పనులే...

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలతో ఇక నుంచి గ్రామాల్లో 40 నుంచి 50 పనులు చేసే వెసులుబాటు కోల్పోయినట్లయ్యింది. ఇందుకు అనుగుణంగా కొత్త సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. ఇక నుంచి ఒక్కో గ్రామంలో 20 పనులు మాత్రమే చేయాలి. ఈ పనులకే బిల్లులు శాంక్షన్ అవుతాయి. అదనంగా చేయాలంటే సాఫ్ట్‌వేర్ తీసుకోదు. 20 పనుల్లో నాలుగు ముగిశాకే.. మరో నాలుగింటికి అవకాశం ఉంటుంది. అంతిమంగా 20 పనుల కంటే మించకుండా రూల్స్ రూపొందించారు. ఒకవేళ మధ్యలో ఏదైనా పని అనివార్య కారణాలతో ఆగిపోయినా అది పూర్తయ్యే దాకా 20 పనుల లెక్కలోనే ఉంటుంది. దీని ఎఫెక్ట్ గ్రామాల్లోని ఇతర పనులపై పడనుంది. ముఖ్యంగా మేజర్ గ్రామాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ఒక్కో గ్రామంలో 50 పనులు జరుగుతున్న ఊర్లు కూడా ఉన్నాయని, 20 పనులకే కుదించడంతో ఇబ్బందులు తప్పవంటున్నారు.

అధికారులకు తలనొప్పులు..

మరోవైపు కొత్త నిబంధనలు అధికారులు, సిబ్బందికి తలనొప్పులు తీసుకురానున్నాయి. ఉపాధి హామీ చట్టం కింద మండల స్థాయిలో ప్రోగ్రామింగ్ అధికారిగా ఎంపీడీఓ,జిల్లా స్థాయిలో కలెక్టర్ ప్రోగ్రామింగ్ అధికారిగా ఉంటారు. ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్‌గా డీఆర్డీఓ ఉంటారు. వాస్తవానికి కూలీలు దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో పని దినాలు కల్పించాలి. లేకుంటే వారికి నిరుద్యోగ భృతి ఇవ్వాల్సి ఉంటుంది. ఉపాధి హామీ చట్టం కూడా ఇదే చెబుతుంది. పనిని బట్టి నిరుద్యోగ భృతి ఆధారపడి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అయితే పనులు లేకపోతే తామెక్కడి నుంచి కూలీ ఇప్పించాలని వారు వాపోతున్నారు.

ఉపాధి పనులపై నిబంధనలు దుర్మార్గపు చర్య

అయిత గోని యాదయ్య గౌడ్ సర్పంచ్ దోరేపల్లి కనగల్ మండలం

నిరుపేదలకు పనికల్పించే ఉపాధి హామీ పథకంపై కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కక్షకట్టే ధోరణి మానుకోవాలి. ఉపాధి హామీ పనుల నిర్వహణపై నిబంధనలు విధించడం దుర్మార్గపు చర్య. ఎంతో మందికి జీవనోపాధి కల్పిస్తున్న ఈ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్రం కుట్ర పన్నుతున్నది. కేంద్ర విధానాలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ఒక పని పూర్తి చేసిన తరువాతే ఇంకో పనిని మొదలు పెట్టాలని ఆంక్షలు విధించడం సరికాదు.



కేంద్రం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

కొప్పుల ధనమ్మ రేగట్టే కనగల్ మండలం

ఉపాధిహామీ కింద గ్రామానికి కేవలం ఏకకాలంలో 20 పనులు కేటాయిస్తామని కేంద్రప్రభుత్వం ప్రకటించడం సరికాదు. మా గ్రామానికి 791 జాబ్‌కార్డులు ఉన్నాయి. గతంలో 40వరకు పనులు జరిగేవి. అయినప్పటికీ అందరికి ఉపాధి దొరకడం కొంత కష్టంగానే ఉండేది. ప్రస్తుతం కొత్త నిబంధనలు పెట్టి పనులను సగం వరకు తగ్గించడంతో మరింత ఉపాధి తగ్గుతుంది. దాంతో కూలీలకు పని దొరకని పరిస్థితి. తక్షణమే ఈ నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలి.

ఉపాధి హామీ చట్టాన్నినీరుగారుస్తున్న కేంద్రం

కంకణాల వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు నల్లగొండ



కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీని నీరుగార్చేందుకు కుట్ర పన్నుతున్నది. కొత్త నిభంధనలతో గ్రామాల్లో కొన్ని పనులే కేటాయిస్తామని ప్రకటించడం సరైంది కాదు. కూలీల బతుకులతో చెలగాటం ఆడుతున్నారు. గ్రామాల్లో ఉపాధి పనులు దొరకని పరిస్థితి నెలకొంటుంది. కేంద్రం వెంటనే ఈనిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. లేనియెడల కేంద్రం ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం.

కూలీల ఉపాధికి కేంద్రం గండి..

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య



ఉపాధి హామీ చట్టం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి వంద రోజుల పని కల్పిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 4 లక్షల5 వేల 263 జాబ్ కార్డులు ఉండగా, 9 లక్షల 24 వేల 947 మంది కూలీలు పనిచేస్తున్నారు. వీరంతా గ్రామాలలో వేర్వేరు పనులు చేస్తుంటారు. కూలీలకు 40 నుంచి 20 వరకే పనులను కుదించడంతో దాదాపు సగం మంది ఉపాధికి గండి పడే ఛాన్స్ ఉన్నది. ఇక కొంతమంది కొన్ని పనులు మాత్రమే చేయగలుగుతారు. అలాంటి వారికి అసలే పనులు ఉండకపోవచ్చు. ఇక భూమినిచదును చేసే పనులకు కూలీల కోసం రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉంటుంది. ఎండాకాలంలో కూలీలకు అదనపు కూలీ చెల్లిస్తారు. కొత్త సాఫ్ట్‌వేర్‌లో ఇది లేదు. అంటే అదనపు కూలీకి కేంద్రం మంగళం పాడింది. మరో వైపు ఉదయం నుంచి సాయంత్రం వరకు పని చేయాల్సిందేనని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉదయం ఒకసారి, మధ్యాహ్నం ఒకసారి తప్పకుండా ఫొటో తీసి అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.

మోడీ నియంతృత్వానికి పరాకాష్ట

- బీజేపీ అసలు రూపం బట్టబయలు
- రాహుల్ అనర్హతవేటుపై ఘాటుగాస్పందించిన మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు మోడీ నియంతృత్వానికి పరాకాష్ట అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అభివర్ణించారు. దీనితో మోడీ అసలు స్వరూపం బట్టబయలు అయ్యిందని ఆయన విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. దేశానికి చీకటి రోజులు అలుముకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విపక్షాల అణిచివేత కేంద్రం ఎంచుకున్న మార్గంగా కనిపిస్తుందన్నారు. ఎనిమిదేండ్లుగా బీజేపీ ప్రభుత్వం చేస్తున్న తంతు అదే నంటూ చెప్పారు. విపక్షాల అణిచివేతకే మోడీ సర్కార్ ఈడీ, ఐటీ, సీబీఐలను దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. బీజేపీ దుర్మార్గాలకు కాలం చెల్లిందని, ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని మంత్రి ఘాటుగా స్పందించారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

- విలేకరుల సమావేశంలో జూలకంటి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఈనెల 25 నుంచి 28 తేదీ వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగే జన చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా మూడు యాత్రలు సాగుతున్నట్లు తెలిపారు. కేంద్రంలో ఉన్న బీజేపీ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని, కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని ఆరోపించారు. బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ సంక్షేమం, మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం ఈ యాత్ర సాగుతుందని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై భారాలను మోపారని విమర్శించారు. కార్పొరేట్లకు పజల సంపదను దోచిపెడుతున్నారన్నారు. వీటిని వ్యతిరేకిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ఈ యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 25న సూర్యాపేట జిల్లాలోని కోదాడ, హుజూర్‌నగర్, 26న నేరేడుచర్ల మిర్యాలగూడలో, 27న తిప్పర్తి, నల్లగొండ, 28న యాదాద్రి భువనగిరి జిల్లాలో యాత్ర నడుస్తుందని తెలిపారు. చివరిరోజు ఈ నెల 29న మూడు యాత్రలు హైదరాబాద్‌కు చేరుకుంటాయని, అదే రోజు హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 26న మిరియాలగూడకు యాత్ర వస్తుందని, మండలంలోని ఆలగడప టోల్గేట్ వద్ద యాత్రను వేలాది వాహనాలతో స్వాగతం పలుకుతామన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు ఎన్టీఆర్ కాంప్లెక్స్ వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ బహిరంగ సభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు సీతారాములు హాజరుతున్నట్లు తెలిపారు. యాత్రకు, సభకు వేలాది మంది తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, చౌగాని సీతారాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరశురాములు, కోడిరెక్క మల్లయ్య, గుణగంటి రామచంద్రు, ఉన్నం వెంకటేశ్వర్లు, ఏసు తదితరులు పాల్గొన్నారు.

బస్సును ఢీకొన్న డీసీఎం

- డీసీఎంలోని వ్యక్తి మృతి, మరొకరికి గాయాలు
- బస్సులోని 52 మంది ప్రయాణికులు క్షేమం



నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

జాతీయ రహదారి- 65 పై ఆర్టీసీ బస్సును వెనక నుండి డీసీఎం ఢీకొట్టింది. ఈ సంఘటన చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రాజమండ్రి నుండి కూరగాయల లోడుతో డీసీఎం హైదరాబాద్‌కు వెళ్తుంది. సత్తుపల్లి నుండి హైదరాబాదుకు 52 మంది ప్రయాణికులతో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు వెళ్తుంది. లింగోజిగూడెం సమీపంలోని ఎన్ హెచ్ 9 హోటల్ ఎదురుగా రోడ్డు పక్కన బస్సు నిలిపి ఉంచారు. అదే సమయంలో వస్తున్న డీసీఎం బస్సును వెనుక నుండి బలంగా ఢీ కొట్టింది. దీంతో రెండు వాహనాలు రోడ్డు పక్కన పల్టీ పడ్డాయి. రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు తగిలి బస్సు పూర్తిగా పల్టికి పడక నిలిచిపోయింది. గోదావరి జిల్లా పైడి చింతపాడు గ్రామానికి చెందిన డీసీఎం డ్రైవర్ ఘంటసాల శ్రీనివాస్‌కు స్వల్ప గాయాలయ్యాయి. డీసీఎంలో ఉన్న మరో వ్యక్తి పశ్చిమగోదావరి జిల్లా పైడి చింత పాడు గ్రామానికి చెందిన సైదులు బాలకృష్ణ (45) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన సమయంలో ఆర్టీసీ బస్సులో 52 మంది ప్రయాణికులు ఉన్నారు. డీసీఎంలో ఉన్న వారిని పోలీసులు అతి కష్టం మీద బయటకు తీశారు. బస్సులో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని చికిత్సనిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాలకృష్ణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చౌటుప్పల్ సిఐ మల్లికార్జున్ రెడ్డి పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సైదులు తెలిపారు.

సుందర ట్యాంక్‌బండ్‌కు ఆధ్యాత్మిక శోభ



- ఆలయానికి శంకుస్థాపన చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ -సూర్యాపేట

సూర్యాపేట పట్టణానికి మణిహారంగా ఉన్న సద్దుల చెరువుకు ప్రస్తుతం ఉన్న పర్యాటక శోభ కు తోడుగా ఆధ్యాత్మిక శోభ జత కానుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక సద్దుల చెరువు పై కొలువై ఉన్న కట్ట మైసమ్మ అమ్మవారి ఆలయానికి ఆయన శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడారు. వందలాది మంది సభ్యులు గా ఉన్న మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు కోరిక మేరకు సొంత నిధులతో కట్ట మైసమ్మ ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అమ్మవారి దయతో సద్దుల చెరువు తో పాటు క్రింద ఉన్న అనేక చెరువులు పెద్ద ఎత్తున నిండడంతో ప్రజలు, రైతులంతా,మత్స్యకారులు అంత సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ అమ్మవారి దీవెనలు, ప్రజలకు సుభిక్షంగా సకలంగా ఉండాలని, నియోజకవర్గ ప్రజలకు సైతం అమ్మవారి దీవెనలు, నియోజకవర్గ అభివృద్ధి మరింత అభివృద్ధి చేసే విధంగా అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. వచ్చే బోనాల పండుగ నాటికి అమ్మవారి ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్‌పుట్టా కిషోర్, కౌన్సిలర్ లు రాపర్తి శ్రీనివాస్, అనంతుల యాదగిరి గౌడ్,నాయకులు శభరి, కుంభం రాజేందర్,బూర బాల సైదులు గౌడ్, దేశ గాని శ్రీనివాస్ గౌడ్ ,యేల్గూరి రాంబాబు గౌడ్,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గౌరవ అధ్యక్షులు ఆకుల లవకుశ, చైర్మెన్ కోటయ్య, ఉపాధ్యక్షులు నల్లమేకల వెంకన్న ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి సురేష్, డైరెక్టర్ నిరంజన్,అంజయ్య జానికీ రాములు, లక్ష్మమ్మ, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఆధ్వర్యంలో క్షయ అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ -నేరేడుచర్ల

ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పెంచికల్ దిన్న గ్రామంలో, శుక్రవారం నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే క్షయ వ్యాధి లక్షణాలుగా గుర్తించాలని మన అందరి పంతం టీవీ అంతం అనే నినాదాలతో పాఠశాల విద్యార్థులు, వైద్య సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని సీతామహాలక్ష్మి మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు కలవారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కళ్లే పరీక్ష చేయించుకుని వ్యాధి నిర్ధారణ చేసుకోవాలని, నిర్ధారణ అయితే తగిన చికిత్స తీసుకొని వ్యాధిని నివారించడంతో పాటుగా, వేరొకరికి సోకకుండాసహాయ పడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి మౌనిక, కావేరి జయమ్మ, జానమ్మ, ఉపేంద్ర, అరవిందమ్మ,శారద, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నీతితో వైద్యులు వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాలి

- ఎస్పీ రాజేంద్ర ప్రసాద్

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజలకు మంచి సేవలు అందించడానికి పట్టణ వైద్యులు, ఆసుపత్రులు, వైద్య రంగం, వైద్య సంఘం వృత్తిలో నీతి కలిగి ఉండాలని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయం లో సూర్యాపేట పట్టణ ఆసుపత్రుల సీనియర్ వైద్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లింగనిర్ధారణ, పిండ విచ్ఛిత్తి లాంటి వాటితో కొద్ది రోజులుగా పట్టణ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్స్, డయాగ్నస్టిక్ సెంటర్స్, మెడికల్ రంగం వివాదాస్పదం అవుతుందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల వల్ల వైద్యరంగం సమాజంలో విశ్వాసం కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. ఇలాంటి చర్యల వల్ల అభివృద్ధి చెందుతున్న నూతన జిల్లా కేంద్రానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించడానికి పట్టణ వైద్యులు, ఆసుపత్రులు, వైద్య రంగం, వైద్య సంఘం కృషి చేయాలని కోరారు. చేసే వృత్తిలో నీతి కలిగి ఉండాలన్నారు. వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాలని, ఆసుపత్రులలో పని చేసే సిబ్బంది చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు.ఆర్.యం.పి లను ప్రోత్సహించవద్దన్నారు. వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని, ప్రజలు వైద్యునిలో దైవాన్ని చూస్తారని , ప్రజల్లో విశ్వాసం కోల్పోవద్దన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు, పిండ విచ్ఛిత్తి లాంటి చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడకుండా ఉండాలన్నారు. ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడే ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్స్, డయాగ్నస్టిక్ సెంటర్స్, వైద్యులపై వాలెంట్రీగా మెడికల్ అసోసియేషన్ వారు ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, పట్టణ వైద్యులు పాల్గొన్నారు.





ఎల్‌ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటిలోని తొమ్మిదవ వార్డుకు చెందిన దేశబోయిన జయంతు కుమార్తె సహస్ర గుండెకు రంధ్రం పడి నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది. ఆర్థిక పరిస్థితి బాగా లేనందున నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య దగ్గరికి వెళ్లి పరిస్థితి వివరించగా, తాను వెంటనే స్పందించి రెండున్నర లక్షల రూపాయల ఎల్‌ఓసీ చెక్కును సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు చేయించారు. ఈ చెక్కును శుక్రవారం బాధితురాలు తండ్రి జయంతుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ ఛైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, చిట్యాల మున్సిపాలిటీ బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి జిట్ట చంద్రకాంత్, దాసరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మద్దతు పొందేలా సేవలందించాలి

నవతెలంగాణ-చిట్యాల



ప్రజల మద్దతు పొందే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సేవలందించాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సూచించారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ వికాస్ పురస్కార్ జాతీయ పంచాయతీ అవార్డులు 2022-23 చిట్యాల మండల స్థాయి అవార్డుల బహుకరణ ప్రదానోత్సవ కార్యక్రమానికి శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై అవార్డులు పొందిన సర్పంచులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీ కొలను సునీత, జడ్పీటీసీ ధనమ్మ పాల్గొన్నారు.

రైతాంగాన్ని రక్షించేందుకే బీఆర్ఎస్

- దేశానికి సీఎం కేసీఆర్ నాయకత్వమే శరణ్యం
- కుట్రలను,కుతంత్రాలను ఛేదించి ప్రాజెక్టుల నిర్మాణం
- విద్యుత్ సరఫరాను నియంత్రణకు మోడీ సర్కార్ రూట్ మ్యాప్
- అయినా తెలంగాణాలో ఆగని నిరంతర విద్యుత్ సరఫరా
- సహకార బంధువుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

రైతాంగాన్ని పరిరక్షించేందుకే టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా రూపాంతరం చెందిందని విద్యుత్‌శాఖా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మెన్‌గా గొంగిడ మహేందర్‌రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించి మూడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించిన సహకార బంధువుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హస్తినా కేంద్రంగా జరుగుతున్న రైతాంగా పోరాటాలు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కదిలించాయని తెలిపారు. ఏ పని మొదలు పెట్టిన దార్శనికత ఉంటుందని ఆయన చెప్పారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి కేసీఆర్ హస్తినకు బయలు దేరారని చెప్పారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో సీఎం కేసీఆర్ నాయకత్వం దేశానికి శరణ్యమని అన్ని వర్గాలు గుర్తించాయన్నారు. మానవీయ కోణంలోనే సరిహద్దు రాష్ట్రాలలో రైతాంగానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. విద్యుత్ సరఫరా నియంత్రణకు మోడీ సర్కార్ మోకాలొడ్డుతున్నా తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగంలో నల్లగొండ జిల్లా అద్భుతమైన ఫలితాలు సాదించిందన్నారు. కరువు జిల్లాగా ఘనతి కెక్కిన నల్లగొండ జిల్లాలో నేడు వరి దిగుబడిలో రికార్డ్ సృష్టించడమే ఇందుకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే ఇందుకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే నాడు ఉద్యమంలో 2014, 2018 లో ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట నడిచిన ఉమ్మడి నల్గొండ జిల్లా రైతాంగం రేపటి రోజున కుడా కేసీఆర్ కు బాసట గా నిలుస్తురాని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి, శాసన సభ్యులు ఎస్.భాస్కర్‌రావు, కార్పొరేషన్ చైర్మెన్‌లు తిప్పని విజయ సింహారెడ్డి, కంచర్ల రామకృష్ణారెడ్డి, దూదిమెట్ల బాలరాజు, డీసీఎంఎస్ చైర్మెన్ వట్టి జానయ్య యాదవ్, నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తి దారుల సమాఖ్య చైర్మెన్ శ్రీకర్‌రెడ్డి, ఆప్కాబ్ మాజి చైర్మెన్ విజయేందర్‌రెడ్డి, మోతె సోమిరెడ్డి, పల్లా ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మోడీ రాజీనామా చెయ్యాలని జన చైతన్య యాత్రలు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పలి

బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, మోడీ రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. జన చైతన్య యాత్రలు నల్లగొండ జిల్లాలో 26 నుండి ప్రారంభమవు తున్నాయాని, మిర్యాలగూడ, నల్లగొండ, నకిరేకల్, చిట్యాలలో పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభలకు వేలాదిమంది ప్రజలు కదిలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ యాత్రలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. యాత్రలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకులు సుదర్శన్, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపెల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, ఇతర రాష్ట్ర నాయకులు పాల్గొంటారని చెప్పారు. ఈనెల 27న నార్కట్‌పల్లి మండల కేంద్రం, చిట్యాల బహిరంగ సభ గొప్ప బహిరంగ సభ, పెద్ద ఎత్తున ఊరేగింపు కూడా ఉందని స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్.వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, మండల కమిటీ సభ్యులు ఆమనగంటి ఐలయ్య, చింతపల్లి బయన్న, దండు రవి, పులిపెల్లి శంకర్‌రెడ్డి, భగవంతరెడ్డి, యాదగిరిరెడ్డి, జాల యాదమ్మ, కల్లూరి కంఠం, దండు నాగరాజు, పంగ బిక్షం, దామర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

మిర్యాలగూడ : ఈనెల 26న మిర్యాలగూడలో జరిగే జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి కోరారు. శుక్రవారం పట్టణంలోని వినోద్ నగర్, అంబేద్కర్ బొమ్మ దగ్గర యాత్ర పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, పరశురాములు, ఏసు, కోడి రెక్క మల్లయ్య , తాళ్లపల్లి నరసింహ, దాసరి చరణ్ పేరం శ్యాము, యాదగిరి, తాళ్లపల్లి నరసింహ, పేరం శ్యాము, దాసరి చరణ్, వేముల సైదులు ఇన్నయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : బీజేపీ మతోన్మాద, కార్పొరేట్, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న జన చైతన్య యాత్రలలో భాగంగా ఈనె 27న చిట్యాలలో సాయంత్రం బహిరంగ సభ, 28 న ఉదయం 9 గంటలకు చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ర్యాలీ, సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, చిట్యాల మండల రూరల్ కార్యదర్శి అరూరి శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం వెలిమినేడు గ్రామంలో జనచైతన్య యాత్ర వాల్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, ఎంపీటీసీ దేశ బోయిన స్వరూప, సుర్కంటి రాంరెడ్డి, పాపిరెడ్డి, అరూరీ శంబయ్య, దేశబోయిన నరసింహ, లచ్చిరెడ్డి, రాములు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల

ప్రభుత్వ కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

- పది పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రభుత్వం నిర్దేశించుకున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత గడువులో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, ఆరోగ్య మహిళా, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76, 118 ప్రభుత్వ జీఓల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, పోడుభూములు, తెలంగాణకు హరితహారం, ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ఇంటర్, పదవ తరగతి పరీక్షల పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించి మాట్లాడారు.

కలెక్టర్ సమీక్ష...

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి సమీక్షిస్తూ కంటి వెలుగు ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాల పంపిణీ సకాలంలో పూర్తి చేయాలని, ఆరోగ్య మహిళ కింద అందించే సేవల పై విస్తృత ప్రచారం కల్పించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 కింద పెండింగ్ ఉన్న రుసుము చెల్లింపుల పై రెవెన్యూ అధికారులు శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. రెండు పడక గదుల ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా పూర్తి చేశామని, సదరు లబ్దిదారుల జాబితా ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న వైకుంఠ ధామం లు,పదవ తరగతి పరీక్షలు, పోడు భూముల పట్టాల అర్హుల జాబితా తదితర విషయాల పై జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో చర్చించి సూచనలు చేశారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్‌లు ఖుష్బు గుప్తా, భాస్కర్‌రావు, డీఎఫ్ఓ రాంబాబు, మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిని కాలిందిని, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి దస్రు నాయక్, ఉద్యానవన శాఖ అధికారిణి సంగీత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ పాలనలో ఆలయాలకు ఆధ్యాత్మిక శోభ

- శాసన మండలి చైర్మెన్ గుత్తా, ఎమ్మెల్యే నల్లమోతు

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేసీఆర్ పాలనలో ఆలయాలకు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని నందిపహాడ్‌లో సీతారామంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠతో పాటు ధ్వజస్తంభం ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. ఆలయాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, కౌన్సిలర్ కర్నె ఇందిరా గోవింద్‌రెడ్డి, సత్యనారాయణ ఆధ్వర్యంలో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, బీఆర్ఎస్ నాయకులు నల్లమోతు సిద్దార్థ, గొంగిడి సైదిరెడ్డి, గుడిపాటి సైదులు బాబు, కునాల గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ బోర్డు క్లైమ్‌లను కార్మికులకు అందించాలి

- లేబర్ ఆఫీస్ ముందు సీఐటీయూ ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న కార్మికుల క్లైమ్‌లను కార్మికులకు వెంటనే అందించాలని శ్రీ భవాని బిల్డింగ్ తాపీ సెంట్రింగ్ వడ్డెర వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) కార్మికులు శుక్రవారం లేబర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 5వేల క్లైములు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిశీలించి పరిష్కరించాలని కోరారు. గతంలో మాదిరిగానే ప్రభుత్వం లేబర్ కార్డులు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాక్సిడెంట్ మరణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని, సాధారణ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, మ్యారేజ్ గిఫ్ట్ కింద లక్ష రూపాయలు ఇవ్వాలని, కుటుంబంలో ఇద్దరికీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. సైకిల్ మోటార్ వెంటనే విడుదల చేయాలని, 60 సంవత్సరాల దాటిన కార్మికులకు 5వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి, నాయకులు రెండి శ్రీనివాస్, కోడిరెక్క మల్లయ్య, వెంకటయ్య, అధ్యక్షులు గుంజి లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు కుంభం ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి, కోశాధికారి జంపాల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

31 నాటికి పెండింగ్ సీఎంఆర్ పూర్తి చేయాలి

- మిల్లర్లను ఆదేశించిన డీఎస్ఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ

2021-22 రబి సీజన్‌లో పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ బియ్యాన్ని ఈనెల 31 వరకు పూర్తి చేయాలని డీఎస్ఓ వీ.వెంకటేశ్వర్లు ఆదేశించారు. శుక్రవారం స్థానిక మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఎఫ్సీఐ గోదాంను సందర్శించి సీఎంఆర్ బియ్యం తీసుకోవడంలో సహకరించాలని కోరారు. గత రబి సీజన్‌కి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 91శాతం, మిర్యాలగూడలో 92శాతం సీఎంఆర్ పూర్తయిందని తెలిపారు. 7,684 ఏసీకేలు ఎఫ్‌సీఐకి రావాల్సి ఉండగా 6,990 ఏసీకే వచ్చినట్లు తెలిపారు. ఇంకా 694 ఏసీకేలు రావాలని, ఈ నెల చివరి నాటికి మిల్లర్లు దానిని పూర్తి చేయాలని ఆదేశించారు. గత రబి సీఎంఆర్ ఈ నెల చివరి నాటికి 100శాతం లక్ష్యం చేరుకోవాలన్నారు. ఆయన వెంట సివిల్ సప్లై డీఎం నాగేశ్వరావు, మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, బండారు కుశలయ్య, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పట్టణ అభివృద్ధికి సహకరించాలి

- మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణచారి

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ పట్టణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి అన్నారు. వార్డ్ వాచ్, హరిత శుక్రవారం కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టణంలోని 41 వ వార్డులో గల పద్మావతి కాలనీలో వార్డ్ కౌన్సిలర్ కేసాని వేణుగోపాలరెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న పార్కులో మొక్కలు నాటి నీటిని పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో అసంపూర్తిగా ఉన్న యూజీడీ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వీధిలైట్లు, పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని, కాలనీలో ఉన్న ఖాళీ స్థలంలో మొక్కలను నాటాలని హరితహారం సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంట ఏసీపీ నాగిరెడ్డి, డీఈ అశోక్, ఏఈ దిలీప్, రవీందర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మూర్తుజా, హరితహారం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కరపత్రం విడుదల

నవతెలంగాణ-మర్రిగూడ



బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంఘర్షణ ర్యాలీకి సంబంధించిన కరపత్రంను శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రతి పంటకు మద్దతు ధర కల్పించాలని, నాలుగు లేబర్ కోడ్స్ విధానాన్ని రద్దు చేయాలని, 2022 విద్యుత్ సంహరణ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి కుటుంబానికి రెండు వందల రోజుల పని దినాలు కల్పించాలని, కనీస వేతనం 600 రూపాయను ఉపాధి హామీ కూలీలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి మండలం నుండి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంపు ముత్తమ్మ, ఆవుల ముత్తయ్య, గ్యార దుర్గమ్మ, ఐతపాక పద్మ, ఇదా హేమలత, ఈద నర్సమ్మ, యాచారం జంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ముందు పెన్షనర్ల ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర, నాయకులు వాడపల్లి రమేష్, పులి కృష్ణమూర్తిలు శుక్రవారం సంయుక్తంగా ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. పెన్షనర్ల సమస్యలు, డిమాండ్ల నేరవేర్చాలని నిర్వహిస్తున్న ధర్నాలో పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలను చేరవచ్చు

- ఎంఈఓ బాలాజి నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ



కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని మండల విద్యాధికారి బాలాజీ నాయక్ అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంగారుగడ్డ నందు జనయేత్రి ఫౌండేషన్ సౌజన్యంతో పదవతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు యింజమూరి కాటయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ విద్య ఈ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సాధనం అన్నారు. ఈ సందర్భంగా జనయేత్రి ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సహాయ పడడం సంతోషకరమన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయపడడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లక్మణ్ నాయక్, ఫౌండేషన్ సలహాదారు కే.దయాకర్‌రెడ్డి,.అహ్మద్, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు అంబటి వీరనారాయణ, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రాంసింగ్, జన యే త్రి ఫౌండేషన్ సభ్యులు పోగుల సందీప్, ఫహీమ్, యాదగిరి, రషీద్, పాష శ్రీనివాస్‌రెడ్డి, మునీబ్ షరీఫ్, చరణ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

- విలేకరుల సమావేశంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని జువ్విగూడెం గ్రామంలో సుగుణ ఫంక్షన్ హాల్‌లో నేడు (శనివారం) నిర్వహించే 15 గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని స్థానిక ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమ్మేళనానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, జిల్లా జడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జిల్లా గ్రంధాలయ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు దోసపాటి విష్ణుమూర్తి, ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక శ్రీధర్, కోఆప్షన్ మెంబర్ వాజీ, పనస వెంకటయ్య పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

- యూఎస్‌పీసీ జిల్లా కమిటీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని యూఎస్‌పీసీ రాష్ట్ర నాయకులు సోమయ్య, ఏం. రాజశేఖర్ రెడ్డి, నాగమణిలు డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ యూఎస్పీసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కోశాధికారి కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం డీటీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బంగారు తెలంగాణలో ఉపాధ్యాయుల, ఉద్యోగుల వేతనాల చెల్లింపు ప్రక్రియ ఒకటవ తేదీ నుండి 15వ తేదీ నాటికి చేరిందని విమర్శించారు. జీతాలు ఎప్పుడు వస్తాయో ఎదురుచూడాల్సిన పరిస్థితి దాపురించిందని వాపోయారు. గత మూడు నెలలుగా ఎయిడెడ్ ఉపాధ్యాయులకు వేతనాలు అందడం లేదని, అంతేకాకుండా ఉపాధ్యాయులకు సప్లమెంటరీ వేతనాలు, పిఆర్సి, మెడికల్, పెన్షనరీ బకాయిలు,జిపిఎఫ్ తదితర బిల్లులు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ గత ఏడు నెలలుగా ఈ కుబేర్‌లో పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఈనెల 27వ తేదీ లోపు బిల్లును జమ చేయని పక్షంలో 28వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూఎస్పీసీ జిల్లా నాయకులు ఎడ్ల సైదులు, పి.వెంకటేశం, ఖుర్షీద్ మియా, పి.వెంకులు, పి. ఏడుకొండలు, బి.అరుణ, నర్రా శేఖర్‌రెడ్డి, రామలింగయ్య, జి.అరుణ, జి నరసింహ్మా, ఆర్.రమాదేవి, యన్.వెంకన్న, యాదగిరి, వరలక్ష్మి, బి.వెంకటేష్, జగతి, టి వెంకటేశ్వర్లు, ఎయిడెడ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్



బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని నోముల గ్రామానికి చెందిన పేద విద్యార్థి నర్సింగు శివానికి ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న శివాని ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా చదువు కొనసాగించాలా వద్దా అన్న సంశయంలో ఉన్నట్టు పేర్కొన్నారు. విషయం తెలిసి విద్యార్థి చదువుకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో చదువు పూర్తికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సామ మల్లమ్మ, నాయకులు సామ రవీందర్‌రెడ్డి, అర్థం మల్లారెడ్డి, సంతోష్‌రెడ్డి, రఘు, నాగరాజు, తిరుమలేష్, లింగారెడ్డి, మహేష్, రెడ్డి సైదులు పాల్గొన్నారు.

యోగా, మెడిటేషన్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం నుండి యోగా, మెడిటేషన్ మూడు నెలల కోర్సు ను ప్రారంభిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మూడు నెలల వ్యవధిలో యోగా ప్రాణాయామ, క్రియ, బంధనాలు, భారతీయ తత్వశాస్త్రం, మానవ శరీరం, ధ్యానం తదితర అంశాలపై బోధించనున్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ ఈ కోర్సులో చేరేందుకు అర్హులని, 3,400 ఫీజు చెల్లించవలసి ఉంటుందని తెలియజేశారు. సోమవారం నుండి శనివారం వరకు ప్రతిరోజూ ఒక గంట థియరీ, ఒక గంట యోగ ప్రాక్టీసెస్ జరుగుతాయని తెలియజేశారు. 75 శాతం హాజరుతో కోర్సు పూర్తి చేసిన వారికి రాత పరీక్ష , వైవా ఆధారంగా ఉత్తీర్ణతను నిర్ణయిస్తారు. పూర్తి వివరాలకు ఎంజీయూ ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ రమావత్ మురళి 9912858536, డాక్టర్ వై శ్రీనివాసరెడ్డి 9 9 5 1 05 7263 లను సంప్రదించాలని తెలిపారు.

అమ్మనబోలు పశువుల సంత వేలం రూ. 24 లక్షల 55 వేలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని అమ్మనబోలు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించే పశువుల సంతకు శుక్రవారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో నార్కట్‌పల్లికి చెందిన తుల్ సురి సుధాకర్ 24 లక్షల 55 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ వేలంపాటలో ఆ గ్రామ సర్పంచ్ బద్దం వరలక్ష్మి రాంరెడ్డి పంచాయతీ కార్యదర్శి ఏలందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ జాన్‌రెడ్డి, వార్డు సభ్యులు భరత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడే మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దొంతగాని లక్ష్మమ్మ పారకవర్గం ఈనెల 25వ తేదీన శనివారం ప్రమాణం స్వీకారం చేస్తున్నట్లు మాజీ మున్సిపల్ చైర్మెన్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు దొంతగాని శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు ఎమ్మెల్యేలతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

దేవాలయాలకు శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో సీతా సమేత రామలింగేశ్వరస్వామి, సరస్వతి దేవాలయాలకు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావు, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవుదొడ్డి ధనమూర్తి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేపూరి వెంకటాచారి, కాపుగల్లు గ్రామశాఖ అధ్యక్షుడు కాసాని రామారావు, సొసైటీ డైరెక్టర్ ముత్తవరపు వీరయ్య, దేవరశెట్టి సత్యనారాయణ, దేవరశెట్టి రామచంద్రం, దేవరశెట్టి శ్రీను, మురళి పాల్గొన్నారు.

రిజర్వేషన్లు నీరుగార్చేందుకు కేంద్రం కుట్ర

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ -నేరేడుచర్ల



పోరాడి సాధించుకున్న రిజర్వేషన్లను నీరు గార్చేందుకు కేంద్రం కుట్ర పన్నుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదిగిరి రావు అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల లోని భవన నిర్మాణ కార్మికులతో కలిసి జన చైతన్య యాత్రల కరపత్రన్న ఆవిష్కరించారు. ఈనెల 26వ తేదీన నేరేడుచర్ల కు జన చైతన్య యాత్ర బృందం వస్తున్నందున కార్మికులంతా హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ బీసీలు కోల్పోతున్నారని, బీసి జన గణ చేయమంటే కుంటి సాకులతో తప్పించుకుంటుందని, విద్య వైద్య రంగాలను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టడం ద్వారా సామాజిక తరగతులకు అందని ద్రాక్ష గానే మిగిలిపోతుందని మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లను మూలనపడేసిందని, భేటీ పడావో బేటి బచావో అని ఒక వైపు చెబుతూనే, మహిళలపై అత్యాచారాలు చేసిన వారిని సిగ్గుగా వదిలిపెడుతుందన్నారు. చట్టబద్ధంగా రావాల్సిన హక్కుల కోసం ఐక్యంగా పోరాడేందుకు జనచైతన్య యాత్రలు జయప్రదం చేయాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతుందని, విద్యుత్ సవరణ బిల్లు, వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా నిలబడిందన్నారు. మతాలకు మంట పెట్టి, కులాల కుట్రలతో బీజేపీ తెలంగాణలో రంకెలేస్తుందన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కులం మతం విద్వేషాలు రెచ్చగొడుతుందని, రానున్న కాలంలో కేంద్ర ప్రభుత్వం కార్మికుల పైన తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు కార్మిక లోకం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, సీనియర్ నాయకులు కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి ఎడ్ల సైదులు , శ్రీను, పాతూరి శ్రీనివాసరావు భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు యారవ శ్రీనివాసరావు, గుంజ రవీందర్ ఎస్కే సత్తార్, ఎస్ కే హజరత్, సట్టు. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గుణాత్మక మార్పు కోసం ఆకస్మిక తనిఖీలు



- జిల్లా కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-పెన్ పహాడ్

గుణాత్మక మార్పు కోసమే జిల్లా, మండల స్థాయిలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, రేషన్ షాపులలో నిర్వహించే సేవా కార్యక్రమాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, తహసీల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సిద్ధపడాలని, హాస్టల్లో భోజన వసతులు ఏవిధంగా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ధరణి సమస్యలు ఏమున్నా వారంలోగా పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపీ రిజిష్టర్ పరిశీలించి అన్ని మందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషగిరిరావు, కేజీబీవీ ప్రత్యేక అధికారి ఆసియా జబీన్, ఇంచార్జీ ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఏఈ గోపి, ఫార్మసిస్ట్ అనూష, సిబ్బంది ఝాన్సి, అమృతా, రాజు, నరసింహా, కలమ్మ, మంగా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధే లక్ష్యం



- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

గ్రామాల అభివృద్ధితోనే గ్రామ స్వరాజ్యమని, గ్రామల సమగ్ర అభివృద్ధి సీఎం కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం బంజారా భవన్‌లో పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ గ్రామ అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని సర్పంచులు, జెడ్పీటీసీలు, కొప్పుల సైదిరెడ్డి, ఎంపీపీ గూడెం శ్రీనివాస్, నియోజకవర్గ పరిధిలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీఓ మౌలానా, ఆర్డీవో వెంకరెడ్డి, పంచాయతీ రాజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోదాడరూరల్ : గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మేళ్లచెరువు కాశినాథం ఫంక్షన్ హాల్‌లో మండల పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాల పంపిణీ కార్యక్రమంలో



ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలు గ్రామపంచాయతీలకు అవార్డులు అందజేసి సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ యాదయ్య, డీఎల్‌పీఓ శ్రీరాములు, ఆర్డీవో కిషోర్ కుమార్, ఎంపీపీలు చింత కవిత రాదా రెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, యాతాకుల జ్యోతి మధుబాబు, ఎలక బిందు నరేందర్ రెడ్డి, జెడ్పిటిసిలు కృష్ణకుమారి శేషు, బాణాల కవిత నాగరాజు, డి ఎల్ పి ఓ శ్రీరాములు, ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, ఎంపీఓలు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పాలకవర్గ సభ్యులు, ఆయా శాఖ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

నవతెలంగాణ -అర్వపల్లి



ంపోలీస్ స్టేషన్లో తనిఖిలలో భాగంగా అర్వపల్లి పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు.తనిఖీ చేసి రికార్డ్స్ పరిశీలించారు అంతకుముందు ఎస్పీకి . సిబ్బంది యొక్క కవాతును , కిట్టు సామాగ్రిని తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ నందు నిర్వహిస్తున్న స్టేషన్ రికార్డ్స్, కేసుల స్థితిగతులు, స్టేషన్ భౌగోళిక స్థితిగతులు, కేసుల నమోదు, పోలీస్ స్టేషన్ నందు ఫంక్షనల్ వర్టికల్ అమలు మొదలు అంశాలను ఎస్పీ పరిశీలించారు . అనంతరం సిబ్బంది యొక్క సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు, ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తేవాలని సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు. అపరిచితుల గురించి సమాచారాన్ని సేకరించే విధంగా ప్రజలతో అనుసంధానం కలిగి ఉండాలన్నారు.ఆయన వెంట డీస్పీ నాగభూషణం, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, నాగారం సీఐ రాజేష్, ఐటీ కోర్, డీసీరబ్ ఎస్సైలు లు రవీందర్, సత్యనారాయణ, అంజి రెడ్డి సిబ్బంది ఉన్నారు.

కాపురానికి తీసుకెళ్లడం లేదని భార్య దీక్ష



నవతెలంగాణ -ఆత్మకూరుఎస్

తన భర్త కాపురానికి తీసుకెళ్లకుండా సుమారు ఏడాదిగా ఇబ్బందులకు గురి చేస్తుండడాన్ని నిరసిస్తూ మండలంలోని నేమ్మికల్‌కు చెందిన అనూష తన చంటి పాపతో ఏనుబాముల స్టేజీ వద్ద గల ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ గేటుకు శుక్రవారం తాళం వేసి నిరాహార దీక్షకు దిగింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని నెమ్మికల్ కు చెందిన జటంగి రామనర్సు కూతురు అనూషను 2020 ఫిబ్రవరి లో ఏనుబాముల స్టేజ్ వద్ద గల ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ యజమాని కొరివి వీరన్న కొడుకు ప్రవీణ్ కు ఇచ్చి వివాహం చేశారు. వీరి కాపురం ఏడాదిన్నార పాటు సజావుగా సాగింది. ఒక పాపా సంతానం కల్గింది.ఆ తర్వాత నుంచి అనూష ను భర్త, అత్త, మామ తరచు వరకట్నం వేధింపులకు గురి చేసి, అనుమానిస్తూ ఇంట్లో నుంచి గేంటేశారు. గత ఏడాది కాలంగా పుట్టిన ఇంట్లో పాపతో ఉంటున్న అనూషను భర్త కాపురానికి తీసుకెళ్లడం లేదు. పలుమార్లు పెద్ద మనుషులు పంచాయతీ చేసిన మెట్టింటి వారు అనూష ను తీసుకెళ్లడం లేదు. దీనితో అనూష తన పాపతో శుక్రవారం ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ గేటుకు తాళం వేసి నిరాహార దీక్ష కు దిగింది. తనకు న్యాయం జరిగే వరకు ఫంక్షన్ హాల్ వద్ద నిరాహార దీక్ష కొనసాగిస్తానని తెలిపింది. ఈ దీక్షకు మద్దతుగా నెమ్మికల్‌కు చెందిన మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అనూష తల్లిదండ్రులు జటంగి రామనర్సు, గణిత, కుటుంబ సభ్యులు జటంగి నాగయ్య, మల్లేష్, వేల్పుల స్వామి, లింగమ్మ, మహిళలు పాల్గొన్నారు.

నూతన శివాలయానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలోని గుండెపురి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నూతన శివాలయానికి భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రూ.10 లక్షల సీసీ రోడ్లు శంకుస్థాపన, రూ.10 లక్షల పల్లె పకృతి వనం, రూ.21 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వంలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరుచుకున్నా మన్నారు. ఏ పనులు పెండింగ్లో ఉన్న అన్ని పనులు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి జడ్పిటిసి దూపటి అంజలి, ఎంపీపీ నెమరుగోమ్ముల స్నేహలత, మార్కెట్ చైర్పర్సన్ కొమ్మినేని స్రవంతి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, గ్రామ సర్పంచ్ పాక రేణుక వెంకన్న, ఉప సర్పంచ్ పెరుమాండ్ల జానీ, ఎంపీటీసీ ధరావత్ జుమ్మిలాల్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పానుగంటి నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

తుంగతుర్తి: క్షయ వ్యాధి సోకకుండా అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీజీవో డాక్టర్ మమత అన్నారు.శుక్రవారం ప్రపంచ క్షయనివారణ దినోత్సవం సందర్భంగా తుంగతుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించి మాట్లాడారు.ఈ మేరకు 2025 సంవత్సరం నాటికి భారతదేశం నుండి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పనిచేయాలని వారికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సముద్రాల సూరి, పీహెచ్ఎన్ సైదమ్మ, డిపిఎంఓ సురేష్, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న,లకావత్ యాదగిరి, చారి, వేణుగోపాల్, చొక్కయ్య, నవీన్, నాగరాజు, భాస్కర్, ఏఎన్ఎంలు భారతి, కమల, జయమ్మ, స్వప్న, స్వాతి, రజిత , బేబీ, శైలజ పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి



- ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి

నవతెలంగాణ కోదాడరూరల్

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వారి ద్వారా చేపలు పట్టివేత కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. మత్స్య సహకార సంఘాల ద్వారా ప్రోత్సాహకాలు అందించి మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కృషి చేయడమే కాకుండా ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తూ అండగా ఉంటున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి సర్పంచ్, మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, గ్రామశాఖ అధ్యక్షులు మహమ్మద్ సలీం, వార్డు సభ్యులు సురేష్, పోయిలపంగు బిక్షం, బ్రహ్మం, సహకార సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ -చివ్వేంల



సూర్యాపేట జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు షీ టీమ్స్ ఇన్చార్జి సూర్యాపేట డిఎస్పి పరికే నాగభూషణం ఆధ్వర్యంలో చివ్వెంల ఎస్ఐ విష్ణు మూర్తి సహకారంతో ప్రతిష్ట పార్మసి కళాశాల లో షీ టీమ్స్ గురించి, సైబర్ నేరాలపై అవగాహన, మానవ అక్రమ రవాణా గురించి, మహిళలు పిల్లల భద్రత గురించి, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విష్ణు మూర్తి ,సూర్యపేట షీ టీం ఏ ఎస్ ఐ పాండు నాయక్ , షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ యాల్లారెడ్డి , కానిస్టేబుల్ శివరాం , కళాశాల వైస్ ప్రిన్సిపల్ వై ఎస్ కుమార్ , హెడ్ కానిస్టేబుల్ సాలయ్య , కానిస్టేబుల్ భూపాల్ రెడ్డి ,సిబ్బంది శ్రీనువాస్ , హెూం గార్డ్ నాగయ్య , కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, చారి, గురులింగం, నాగార్జున, కృష్ణపాల్గొన్నారు.

స్థలాల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తుల గడువు పెంపు

నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ నెంబర్ 58,59 ద్వారా స్థలాల క్రమబద్ధికరణ కొరకు దరఖాస్తుల గడువు పెంచిందని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యంతరం లేని ప్రభుత్వ భూములు పై క్రమబద్ధీకరణ ,హక్కుల బదిలి చేయడం కోసం జీఓ నెంబర్ 58,59 కటాఫ్ 02-6-2014 నుండి 2-06-2020 పొడిగించడం జరిగిందని తెలిపారు.అలాగే క్రమబద్ధికరణ హక్కుల బదిలీ చేయుట కొరకు దరఖాస్తు లను స్వీకరించడానికి ఏప్రిల్ ఒకట నుండి వరకు ఉన్నదని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని సూర్యాపేట ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బీజేపి మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ప్రజా సంక్షేమం, మత సామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కొనసాగుతున్న జన చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. ఆ పార్టీ మండల కమిటీ సమావేశం కొండమీద రాములు అధ్యక్షతన చీదెళ్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న యాత్ర రేపు కోదాడ పట్టణానికి చేరుకుంటుందని, ఈ యాత్రకు సూర్యాపేట జిల్లాకు చెందిన వేలాది మంది పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికేందుకు పాల్గొంటున్నారని తెలిపారు. యాత్ర జిల్లాలో 25 నుండి 26 వ తేదీ వరకు రెండూ రోజులు వరకు కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల వరకు కొనసాగి 26 సాయంత్రం నల్లగొండ జిల్లా మిర్యాలగూడెం చేరుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటి సభ్యులు చినపంగి నర్సయ్య, మడ్డి అంజిబాబు, గుంజ వేంకటేశ్వర్లు, ఆడివయ్య, గుణ్ణం గోపాలరెడ్డి, ఇరుగు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పాలకీడు : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల 26న హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నిర్వహించే జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం వడ్డే సైదయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల నాయకులు వడ్డే సైదయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పగడాల మట్టేష్, నాయకులు మల్లారెడ్డి, మాతంగి ఏసురత్నం, ఇరుకు సైదులు, ఆర్లపూడి వీరభద్రం, వెంకటేశ్వర్లు, మాలోత్ హథిరాం తదితరులు పాల్గొన్నారు.

మినీ జాబ్ మేళలో 21 మందికి ఉపాధి

నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

నిరుద్యోగ యువతీ యువకులు మినీ జాబ్ మేళాలో 21 మందికి ఉపాధి కల్పించినట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎస్ మాధవరెడ్డి తెలిపారు.శుక్రవారం జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ జాబ్ మేళాలో మూడు ప్రైవేట్ కంపెనీలు హాజరు అయినాయని తెలిపారు.ఇ ప్రైవేట్ కంపెనీల యందు 465 ఖాళీలకు 65 మంది నిరుద్యోగ యువతీ యువకులు అవగా అందులో 21 మందికి నియామక పత్రాలు అందజేశారు.అలాగే ఏడుగురు షార్ట్ లిస్ట్ కి ఎంపిక అయినారు అని తెలిపారు.ఈ మినీ జాబ్ మేళా కు సీనియర్ అసిస్టెంట్ వి.చెన్నయ్య, జూనియర్ అసిస్టెంట్ ఎ. శ్రీనివాస్, ప్రైవేట్ కంపెనీల సీనియర్ హెచ్.ఆర్ మేనేజర్స్ పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ పత్రికలో తప్పుడు హెడ్లైన్ పెట్టి స్టోరీ రాసిన వారిపై చట్ట ప్రకారం శిక్షించాలి



నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

మహిళను,విద్యార్థులను అగౌరవపరుస్తూ అసభ్య పదజాలంతో అవమానకరంగా ఆంధ్రప్రభ పత్రిక లో హెడ్లైన్ పెట్టి తప్పుడు స్టోరీ రాసిన నిందితున్ని చట్ట ప్రకారం శిక్షించాలని ఎంఎస్‌పి జిల్లా ఇన్‌చార్జి యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ జమ్మిగడ్డ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా కే జి ఎఫ్ నర్సింగ్ కళాశాలలో అక్రమాలు జరుగుతున్నాయి అని అసత్య ప్రచారం చేస్తూ ఆ కళాశాల వ్యభిచార గృహం అని విద్యార్థులు అశ్లీల కార్యకలాపాల చేస్తున్నారని అసత్యపు ప్రచారం చేస్తూ గత ఆరు నెలలుగా ఆంధ్రప్రభ విలేకరి పత్రికల్లో ప్రచురిస్తూ విద్యార్థులను అవమాన పరుస్తూ అసభ్యకర పదజాలంతో పత్రికల్లో ముద్రిస్తూ విలేకరి పేరుతో దందా చేస్తూ బ్లాక్ మెయిల్ చేస్తూ విద్యాలయాలను వ్యభిచార గృహాలుగా రాస్తూ ఇలా అబద్దపు రాతలు రాసే విలేకరులపై చట్టపరకారం చర్య తీసుకోవాలని వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పూజారి పద్మ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పీజిఎఫ్ నర్సింగ్ కళాశాలలో వంట మనిషిగా పని చేసే నాపై ఫాదర్ భాష వారితో అక్రమ సంబంధం ఉందని నా పేరు ప్రస్తావిస్తూ నన్ను అవమానపరిచి ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా తప్పుడు రాతలు రాసిన రాపర్తి మహేష్ పై చట్టరితే చర్య తీసుకోవాలని పూజారి పద్మ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పి జి ఎఫ్ నర్సింగ్ కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ కళాశాలలో చదివిన విద్యార్థులకు వివిధ కార్పొరేట్ హాస్పిటల్లో విదేశీ ఉద్యోగాలలో మంచి అవకాశాలు వచ్చాయి అటువంటి కళాశాల విద్యార్థులను అవమానపరచు పరుస్తూ వ్యభిచారులుగా రాసలీలలు జరుగుతున్నాయని వ్యభిచార గృహంగా కనీస జ్ఞానం లేకుండా ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులమని గ్రహించకుండా తప్పుడు రాతలు రాస్తున్న విలేకరిపై చర్య తీసుకోవాలన్నారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ కి జిల్లా కలెక్టర్ కి విన్నవించినట్టు చెప్పారు..ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు దాసరి వెంకన్న మాదిగ, పుట్టల మల్లేష్ మాదిగ, దైద వెంకన్న మాదిగ,చింత వినయ్ బాబు మాదిగ పాల్గొన్నారు.

మణాక్‌రావు ఠాకూర్‌ను కలిసిన భాస్కర్

నవతెలంగాణ -ఆలేరుటౌన్



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్‌రావు ఠాకూర్‌ను హైదరాబాదులోని గాంధీభవన్లో శుక్రవారం యూత్ కాంగ్రెస్ ఆలేరు పట్టణ అధ్యక్షులు కాసుల భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో 2024 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి యూత్ కాంగ్రెస్ కృత నిశ్చయంతో చేస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చుని భూ నిర్వాసితుల నిరసన

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండ బస్వాపూర్ రిజర్వాయర్ లో ముంపునకు గురవుతున్న గ్రామస్తులు శుక్రవారం మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని గ్రామ ప్రజలు రిజర్వాయర్ కట్టపై చేస్తున్న ఆందోళన కార్యక్రమం తొమ్మిదవ రోజుకు చేరింది. ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఆర్అండ్ఆర్ ప్యాకేజీతో పాటు, ఇళ్ల నష్టపరిహారం, భూమి నష్టపరిహారం తోపాటు దాతరపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 294 సర్వే నెంబర్ లో లేఅవుట్ చేసి ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, మోహన్, దసిరం నాయక్, గ్రామపంచాయతీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డుకు ఎంపికైన గ్రామాలు



నవతెలంగాణ -భువనగిరిరూరల్

జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీ ఎంపికలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్రామపంచాయతీలలో 9 విభాగాలలో అత్యుత్తమ ప్రతిమ కనబరిచిన మొదటి మూడు గ్రామాలను జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీలుగా కలెక్టర్ పమేలా సత్పతి ఎంపిక చేశారు. మొదటి విభాగం పేదరిక నిర్మూలన, సరియైన జీవనోపాధి కలిగిన జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీలుగా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం, ఆలేరు మండలం కొలనుపాక, బీబీనగర్ గ్రామపంచాయతీ ఎంపిక అయ్యాయి. ఆరోగ్య పంచాయతీ విభాగంలో మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి గ్రామపంచాయతీ, ఆలేరు మండలంలోని మంతపురి గ్రామపంచాయతీ, తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి గ్రామపంచాయతీ ఎంపిక అయ్యాయి. బాలల స్నేహపూర్వక పంచాయతీ విభాగంలో రామన్నపేట మండలంలో ఇంద్రపాలనగరం (తుమ్మలగూడెం), వలిగొండ మండలంలో పహిల్వాన్ పురం, బీబీనగర్ మండలంలో మేడి తండా గ్రామ పంచాయతీలు ఎంపిక య్యాయి. సరిపోను నీటి వనరులు విభాగంలో భువనగిరి మండలం నమాత్‌పల్లి గ్రామం, చౌటుప్పల్ మండలంలోని ఎస్ లింగోటం, గుండాల మండలంలోని గంగాపూర్ గ్రామం , పచ్చదనం పరిశుభ్రత విభాగంలో చౌటుప్పల్ మండలంలోని ఎస్ లింగోటం, పోచంపల్లి మండలంలోని జలాల్‌పూర్ గ్రామం, భువనగిరి మండలంలోని వడాయి గూడెం గ్రామం ఎంపికైంది. సరియైన మౌలిక సదుపాయాలు విభాగంలో రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామం, రాజపేట మండలంలోని రేణిగుంట గ్రామం, వలిగొండ మండలంలోని సంగం గ్రామం ఎంపికైంది. సామాజిక భద్రత విభాగంలో బీబీనగర్ మండలంలోని అన్నంపట్ల గ్రామపంచాయతీ, మోటకొండూరు మండలంలోని దిలావర్పూర్, రాజపేట మండలంలోని జాల గ్రామాలు ఎంపిక కాగా, ప్రజలకు సుపరిపాలన అందించే గ్రామపంచాయతీలుగా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామం, పోచంపల్లి మండలంలోని సాయి నగర్, బొమ్మలరామారం మండలంలోని రామలింగంపల్లి గ్రామం , ఫ్రెండ్లీ మహిళల గ్రామపంచాయతీ విభాగంలో పోచంపల్లి మండలం శివారెడ్డి గూడెం, బీబీనగర్ మండలం రాఘవపురం గ్రామం, తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ గ్రామాలు ఎంపికయ్యాయి. జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీల ఎంపికలో భాగంగా 9 విభాగాలలో మూడు గ్రామపంచాయతీల చొప్పున మొత్తం 27 గ్రామపంచాయతీలను ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపిక చేశారు. ఈనెల 26వ తేదీన జిల్లా మంత్రి చేతుల మీదుగా నల్గొండ జిల్లా కేంద్రంలో అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. కాగా ఉత్తమ గ్రామం జిల్లా గ్రామపంచాయతీలో ఎంపికైన గ్రామపంచాయతీలు రాష్ట్రస్థాయిలో పోటీ పడనున్నాయి. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికైన వాటిని జాతీయస్థాయికి ఎంపిక చేస్తారు.

సీపీఐ(ఎం)బహిరంగ సభను జయప్రదం చేయండి



- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం

నవతెలంగాణ -ఆత్మకూర్ ఎం

ఈ నెల 28నభువనగిరిలో జరిగే సీపీఐ(ఎం) పార్టీజనచైతన్య యాత్ర బహిరంగసభకు ప్రజలు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం కోరారు. శుక్రవారం మండలంలోని కూరెళ్ల, పల్లెర్ల, ఆత్మకూర్ గ్రామాల్లో బహిరంగ సభ ప్రచార గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. సందర్భంగా ఆయనమాట్లాడుతూకేంద్ర ప్రభుత్వ మతోన్మాద, ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలపై ,భారత రాజ్యాంగాన్ని ఎత్తివేసే విధంగా బిజెపి ప్రభుత్వ కుట్రలపైన ప్రజలకు తెలియజేస్తూ సి పి ఎం పార్టీ అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు జన చైతన్య యాత్రలునడుస్తున్నాయని తెలిపారు. అదిలాబాద్ లో ప్రారంభమైన జాతా మార్చి 28న జిల్లాకు వస్తున్న సందర్భంగా పార్టీ జిల్లా నూతన కార్యాలయాన్ని ప్రారంభించుకొని, బహిరంగ సభ నిర్వహించడంజరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం, మండల కమిటీ సభ్యులు వంటిపెల్లి గోపాల్ రెడ్డి, భాషబోయిన బుగ్గయ్య ,గున్నబోయిన స్వామి, తుమ్మలగూడెం యాదయ్య ,యాదిరెడ్డి, రామ్ రెడ్డి ,బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్/ఆలేరుటౌన్ : ఆలేరు మండల కేంద్రంలో మండల కమిటీ, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జన చైతన్య యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సమరయోధులు దుంపల మల్లారెడ్డి స్మారక అర్థం భువనగిరి పట్టణంలో నిర్మించిన ఆ పార్టీ జిల్లా కార్యాలయం మార్చి 28 న ప్రారంభిస్తున్నామని ఈ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా ఆ పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు బివి.



రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య ,జూలకంటి రంగారెడ్డి ,నంద్యాల నరసింహారెడ్డి పాల్గొంటున్నారని ప్రారంభ కార్యక్రమంలో తెలిపారు ..ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు ప్రజా సంఘాలు అభ్యుదయ వాదులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దుపటి వెంకటేష్, టౌన్ కార్యదర్శి ఇక్బాల్ ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు సుదగాని సత్య రాజయ్య ,నల్ల మాస తులసయ్య ,సంఘీ రాజు, జాలపు లక్ష్మి ,ఘనగాని మల్లేష్ ,కేతావత్ లక్ష్మి, చౌడబోయిన యాదగిరి ,డివైఎఫ్ఐ సీనియర్ నాయకులు వడ్డమాను విప్లవ్ కుమార్ ,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : 28న భువనగిరిలో జరిగే సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ ప్రజలకు పిలుపునిచ్చారు. జన చైతన్య యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బి వి రాఘవులు , మాజీ శాసన మండలి సభ్యులు చేరుపల్లి సీతారాములు, మాజీ కేంద్ర కమిటీ సభ్యులు యస్ వీరయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, %బ%వెంకటేశం, కోట నాగరాజు, గుంటి శ్రీశైలం, రామోజీ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: దేశ భవిష్యత్తుకే ప్రమాద కరమైన మథున్మాద విధానాలను వ్యతిరేకించాలని సీపీఐ (ఎం) పట్టణ కార్యదర్శి కాద నరేందర్, మండల కమిటీ సభ్యులు కందుల హనుమంతు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జనచైతన్య యాత్ర కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ విధానాలను అవలంబిస్తూ మోడీ, అమిత్ షా నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రూపాయలను కట్ట బేడుతూ ప్రజలపై గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసర వస్తువుల ధరల భారం అవుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి భావడ్లపల్లి సత్యం, రైతు సంఘం నాయకులు బోళ్ళ వెంకన్న, యువజన సంఘం నాయకులు మునుకుంట్ల లెనిన్, పార్టీ నాయకులు గంజి అశోక్, కే వెంకన్న, పల్లె సత్యం, లింగస్వామి, గొరిగే మల్లేశం, సిఐటియు నాయకులు వెంకట్ రెడ్డి, పెయింటింగ్ వర్కర్స్ నాయకులు చింతల గోరయ్య, పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పై వేధింపులు సరికాదు

- దొంగను దొంగ అంటే తప్పేంటి..?
- జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



ప్రజాస్వామ్యంలో తప్పుడు కార్యక్రమాలు చేసినప్పుడు తప్పకుండా మా అధినాయకుడు మాట్లాడతారని, నీరవ్ మోదిని దొంగ అంటే తప్పేముందని, రాహుల్ గాంధీ పై వేధింపులు సరికాదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. నీరావ్ మోడీ నీ దొంగ అన్నాడని, ప్రధాని మోడీని అనలేదని, దేశం కోసం తన కుటుంబాన్ని త్యాగం చేసిన వ్యక్తి దేశ ప్రజల కోసం సమస్యలపై మాట్లాడితే సూరత్ కోర్టులో అతనిపై కేసు నమోదు చేసి, అరెస్టు చేస్తామనడం సరికాదన్నారు. దేశ సమైక్యత కోసం పాదయాత్ర చేస్తున్న అధినేతపై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని, లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాలుగా ఉద్యోగ నోటిఫికేషన్ లేక నిరుద్యోగులు త్రీవా ఇబ్బందులు పడుతున్నట్లు, తొమ్మిది సంవత్సరాలుగా ఇలాంటి నోటిఫికేషన్ వేయకుండా, రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ ఎన్నికలలో హామీ ఇచ్చి నేటికీ నెరవేర్చలేదన్నారు. ప్రస్తుతం నోటిఫికేషన్ ఇచ్చి ఏదో ఘనకార్యం చేసినట్టు విద్యార్థులు కష్టపడి రాసిన పేపర్లను క్వశ్చన్ పేపర్ లీక్ అవ్వడం ప్రభుత్వ సమర్థతకు, వైఫల్యానికి నిదర్శనం అన్నారు. ఈ విషయంపై బాధ్యత గల ప్రతిపక్ష నాయకుడిగా టిపిసిసి అదినేత రేవంత్ రెడ్డి మాట్లాడినప్పుడు ఆయన మీద కక్షపూరితంగా వ్యవహరిస్తూ సిట్ నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం మన్నారు. ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, తంగేలపల్లి రవికుమార్, బీసుకుంట్ల సత్య నారాయణ, సిరికొండ శివకుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మహిళా ఆరోగ్య కేంద్రాలను ఉపయోగించుకొని ప్రతి తల్లి పరీక్షలు చేయించుకోవాలి



- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ-చౌటుప్పల్

మహిళా ఆరోగ్య కేంద్రాలను ఉపయోగించుకొని ప్రతి తల్లి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శుక్రవారం రామన్నపేట ప్రాజెక్టు చౌటుప్పల్ సెక్టార్‌లోని చౌటుప్పల్ 2 అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. పిల్లలకు అక్షరభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులు రక్తహీనత లేకుండా పిల్లలు మంచి పోషణ స్థాయిని కలిగి ఉండాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ తల్లులు అంగన్‌వాడీ సేవలను, ఆరోగ్య లక్ష్మిని ఉపయోగించుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని తెలిపారు. చిరుధాన్యాలు, మిల్లెట్స్, సజ్జలు, జొన్నలు, రాగులు, కొర్రలు, సామలు, ఊదలు, అరికెలు, అండెకొర్రెలు ఉపయోగించుకొని వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కామిశెట్టి శైలజ, అధికారులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- ఆత్మకూర్ ఎం

ఇటీవల కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని రైతులందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల మండలంలో కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటలను శుక్రవారం మండల కేంద్రంలో ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆత్మకూర్ (ఎం) మోత్కూర్, గుండాల, అడ్డగూడూర్ మండలాల్లో నష్ట ప్రభావం అధికంగా ఉందని ఆమె అన్నారు. ఆలేరు నియోజకవర్గంలోనీ మండలంలో 9138, గుండాల మండలంలో 5400, మోటకొండూరు మండలంలో100,రాజపేటమండలంలో 75 ఎకరాలలోవరిపంటనష్టపోయినట్లుగా ఇప్పటివరకు అధికారులు గుర్తించారని ఆమె చెప్పారు. వరి తో పాటు మామిడి, సపోటా, బత్తాయి తోటలకు కూరగాయల పంటలకు కూడా నష్టం జరిగినట్లు ఆమె వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం మొదటి నుంచి రైతులకు అండగా ఉంటున్న ప్రభుత్వం అని,రైతులసంక్షేమంకోరుకుంటున్న ప్రభుత్వం కావడంతో రైతులు అధైర్య పడకూడదన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎకరాకు 10 వేల అందించి సహయక పునరావృత చర్యలు చేపట్టాలని నిశ్చయం తీసుకున్నారని తెలిపారు.. అందుకు రూ 288 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ బీసు ధనలక్ష్మి గ్రామ కోఆర్డినేటర్లు నాతి స్వామి, నాతిరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ వ్యవసాయ శాఖ ఆలేరు ఏడిఏ బి.వెంకటేశ్వర్లు ,ఎంఏఓ ఎస్.శిల్పా, బీఆర్ఎస్ మండల అధ్యక్షులుబీసు చందర్ గౌడ్ నాయకులు పంజాల వెంకటేష్ సోలిపురం అరుణ బూడిది శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న టీఎస్‌పీఎస్సీ

నవతెలంగాణ-చౌటుప్పల్



ప్రశ్నాపత్రాల లీకేజీలతో టీఎస్‌పీఎస్సీ నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతుందని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ ఆరోపించారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. ఎన్నో కళలతో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలనే కోరికతో ఇంటికి దూరంగా ఉండి రాత్రింభవళ్లు గంటల తరబడి చదువుకుంటూ కోచింగ్ సెంటర్లకు, హాస్టళ్లకు అప్పులు చేసి లక్షల రూపాయలు కడుతున్నారని తెలిపారు. పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల భవిష్యత్తు అయోమయంలో పడిందన్నారు. టీఎస్‌పీఎస్సీ ఒక బోగస్ సంస్థగా తయారైందన్నారు. 30 లక్షల మంది నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటమాడుతుందన్నారు. టీఎస్‌పీఎస్సీ పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి కాలయాపన చేయకుండా టీఎస్‌పీఎస్సీలో లోపాలను సవరించి, పేపర్ లీకేజీకి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. టీఎస్‌పీఎస్సీని పకడ్బందీగా నిర్వహించి, నిరుద్యోగులకు అండగా నిలవాలని కోరారు.

సేవాలాల్ ఆదర్శాలను ముందుకు తీసుకుపోదాం

- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ -సంస్థాన్‌నారాయణపురం



గిరిజనుల ఆరాధ్య దైవంగ భావిస్తున్న సంత్ సేవాలాల్ ఆదర్శాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోతుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గ స్థాయి సంతోష్ సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలను శుక్రవారం మండల కేంద్రంలోని జైహింద్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. ఆనాడు సేవాలాల్ గిరిజనుల అభివృద్ధిని కోరుకుంటే నేడు టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ప్రతి గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వందని అన్నారు.ప్రతి తండాలో గ్రామపంచాయతీ భవనంతో పాటు సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.గిరిజనుల అభివృద్ధిలో భాగంగా రూ.1కోటి50 లక్షలతో బంజారా భవన్, గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.తన సొంత నిధులు రూ.10 లక్షలు తో సంతు సేవాలాల్ మందిరం నిర్మిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి ప్రేమ్చందర్ రెడ్డి, చండూరు ఎంపీపీ పల్లె కళ్యాణి,జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్,సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి,ఎంపీటీసీ బచ్చనబోని గాలయ్య,పిఏసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి,గిరిజన సంఘం నాయకులు భీమ్లా నాయక్,స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్ రాజ్,ఎంపీడీవో రాములు,పలు గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బాగా చదువుతేనే జీవితంలో ఏదైనా సాధిస్తాం

- ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



బాగా చదువుకుంటేనే జీవితంలో ఏదైనా సాధించగలమని ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బొల్లేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సచిన్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. ఉన్నత స్థాయికి ఎదగాలంటే పదో తరగతి పునాది వంటిదన్నారు. మంచి గ్రేడుతో ఉత్తీర్ణత సాధించి కష్టపడి చదివి, ఉన్నత స్థితికి ఎదగి, తల్లి దండ్రుల కలలను నెరవేర్చాలన్నారు. ఎవరెస్టర్ అన్విత మాట్లాడుతూ ఏ తల్లి దండ్రులైనా తమ పిల్లలు మా కంటే ఉన్నతమైన స్థితిలో చూడాలనుకుంటారని, తల్లి దండ్రులు మన ఎదుగుదలను చూసి గర్వంగా పది మందికి చెప్పుకోవాలన్నారు. అప్పుడే జీవితంలో విజయం సాధించినట్టని అన్నారు.అనంతరం విజేతలు గాయత్రి, సాయి నిరుపమ్, హర్షికతో పాటు పలువురికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, ఉపాధ్యాయులు విజయేందర్ రెడ్డి, పద్మలత, స్వామి, శ్రీనివాసాచారి, మున్ని, గోదావరి, రాజేశ్వరి, కనకయ్య పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై ర్యాలీ

నవ తెలంగాణ- భువనగిరి



ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకొని పశువైద్య శాల మీటింగ్ హల్ లో సమావేశం నిర్వహించారు. అనంతరం క్షయవాధి నివారణ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీనీ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై, మాట్లాడారు. టీబీ వ్యాధి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులు సూచించారు. సుమారు 20వేల రూపాయల విలువగల పౌష్టిక ఆహార సరుకులను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు, జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి వై పాపారావు, రోటరీ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు, కరివే నర్సింగ్ రావు కార్యదర్శి పలుగుల ఆగేశ్వర్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ తాటిపల్లి రవీందర్ కూచుపట్ల సత్యనారాయణ రెడ్డిబోగ హరికృష్ణ చెన్న లక్ష్మణ్ పాల్గొన్నారు.

వడాయిగూడెం సర్పంచ్ మనీష్‌కు జిల్లా స్థాయి పురస్కారం

నవ తెలంగాణ -భువనగిరి రూరల్



జాతీయ పురస్కారాలు 2023 లో భాగంగా ఈనెల 26వ తేదీన జిల్లా స్థాయి గ్రామప ంచాయతీ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ అవార్డు ప్రదానం చేస్తున్నట్లు భువనగిరి యాదాద్రి జిల్లా పంచాయతీరాజ్ అధికారులు ప్రకటించారు. 26వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటలకు నల్లగొండలోని గుండెగోని మైసయ్య కన్వెన్షన్ హాల్లో తెలంగాణ విద్యుత్ శాఖా మాత్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ప్రధానం చేయనున్నారు.జిల్లా స్థాయి గ్రామ పంచాయతీ పురస్కారాల మనీష్ అవార్డు అందుకొనున్నారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కౌన్సిలర్ ఆలె నాగరాజు తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్ శశిధర్, డాక్టర్ సౌజన్యలు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీచేశారు. 14 లక్షల 45 వేల రూపాయల విలువైన స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు, హార్లిక్స్ ప్యాకెట్స్, వాటర్ బాటిళ్లు, షు, సాక్స్ లను విద్యార్థులకు నాగరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంతటి బాలరాజుగౌడ్, ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, భాగ్యమ్మ, దివీస్ సీఎస్ఆర్ ఇన్‌చార్జీ వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎడ్ల కిష్టమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు

నవతెలంగాణ -రామన్నపేట



భవన నిర్మాణ వృత్తిపై ఆదారపడి జీవిస్తూ అనారోగ్యం పాలై మృతి చెందిన మండలంలోని ఇస్కిళ్ళ గ్రామ భవన నిర్మాణ కార్మికురాలు ఎడ్ల కిష్టమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఇస్కిళ్ల గ్రామంలో కిష్టమ్మ భౌతికకాయంపై మండల అధ్యక్షుడు వంగాల మారయ్య, నాయకులతో కలసి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఆరోగ్య భద్రత కల్పించి ప్రభుత్వం ఆర్థికంగా తోడ్పడాలన్నారు. పెరిగిన ధరలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికులు వృత్తినే ఆధారం చేసుకుని అనారోగ్యంపాలై వైద్యం చేయించుకునే స్థోమత లేక మరణిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి గొరిగె ఆదిమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర వ్యవసాయ పద్ధతిని ఆచరించాలి

- జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ

నవతెలంగాణ- ఆలేరురూరల్

రైతులు సమగ్ర వ్యవసాయ పద్ధతులు భాగంగా ఉన్న వ్యవసాయంతో పాటు పాడి గేదెల మరియు బర్రెల పెంపకం పూల పెంపకం చేపల పెంపకం చేపట్టి వాతావరణ ప్రతికూలతను కట్టుకొని అధిక రాబడి లాభాలు ఆర్జించడానికి సమగ్ర వ్యవసాయ పద్ధతిని ఆచరించాలని జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ అన్నారు .శుక్రవారం మండలంలోని గొలనుకొండ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ పద్ధతులపై వ్యవసాయ క్షేత్రం ప్రదర్శన ,శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ వరికి ప్రత్యామ్నాయ పంటలైన అపారాలను నూనె గింజల పంటలను చిరుధాన్యాలను సాగు చేసి భూసారాన్ని పెంపొందించాలన్నారు . ఈ కార్యక్రమంలో ఆలేరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటేశ్వరరావు, ఏవో పద్మజ ,గ్రామ సర్పంచ్ లక్ష్మి, వ్యవసాయ విస్తరణ అధికారులు శాలిని ,నాగార్జున ,రాకేష్ ,శ్రీకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పంచాయతీ పురస్కారం

నవతెలంగాణ -బొమ్మలరామారం

మండల స్థాయి ఉత్తమ పంచాయతీ పురస్కారాలను శుక్రవారం మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో (16) గ్రామ పంచాయతీ సర్పంచులకు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, ఎంపీడీవో బి.సరిత మండల అభివృద్ధి కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచులను,కార్యదర్శులను, ఎంపిటీసీలను,సన్మానించారు. మండల స్థాయిలో తొమ్మిది విభాగాలకు గాను నాలుగు విభాగాల్లో ఉత్తమ గ్రామ పంచాయతీగా జలాల్ పూర్ ప్రథమ స్థానంలోను, లక్ష్మీ తండా మూడు విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచాయని మిగతా 14 గ్రామాలు వరుసగా చౌదర్ పల్లి, మైలారం కింది తండా, మర్యాల, చీకటి మామిడి, బోయిన్ పల్లి, నాగినేనిపల్లి, మైసిరెడ్డి పల్లి, మేడిపల్లి, సోలిపేట, బొమ్మలరామారం, మాచన్ పల్లి, రామలింగంపల్లి, ఫకీర్ గూడెం, యావపూర్ తండా వివిధ విభాగాల్లో ప్రతిభ కనపచ్చాయని, మిగతా గ్రామపంచాయతీలు కూడా వచ్చే సంవత్సరంలో ఇంకా ప్రతిభ కనపర్చి ముందు స్థానాల్లో నిలవాలని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు గౌడుగు శోభ,ఎంపీటీసీలు ఎర్ర హేమంత్ రెడ్డి, శ్రీహరి నాయక్, మైలారం ఈదమ్మ, మడిగ నరసింహులు, బోయిని లత, మూడ్ భూలి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పంట నష్టపోయిన ప్రతి రైతుకూ రూ.50 వేలు చెల్లించాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఇటీవల కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన ప్రతి రైతు ఎకరానికి 50వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎస్ రాజశేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి, యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి , సురకంటి రంగారెడ్డి, బొట్టు అబ్బయ్య, పట్నం శ్రీనివాస్, గుంటుపల్లి సత్యనారాయణ, గోరెడ్డి పురుషోత్తం రెడ్డి, పోతంశెట్టి రమేష్, మంద నరసింహ, తాళ్ల భాస్కర్ రెడ్డి, కార్యదర్శులు చిలుకుని మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి హాజరైన హరిశంకర్ గౌడ్

నవతెలంగాణ - ఆలేరుటౌన్

హైదరాబాద్,మన్సురాబాద్‌లో ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కంటెస్టెడ్ అభ్యర్థి, సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుధా గాని హరిశంకర్ గౌడ్ శుక్రవారం స్నేహితులు సుజన్ కుమార్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమృతం శివకుమార్ , అనంతుల తిరుమల్ రెడ్డి , దయ్యాల కుమార స్వామి , అమృతం శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

మంతపురిలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు మండలం మంతపురి గ్రామంలోకంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పారుపల్లి లావణ్య శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పల్లె దావకాన డాక్టర్ సుప్రియ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఏఎన్ఎం అనిత ,,స్వరాజలక్ష్మీ ఆశ వర్కర్లు లలిత,మంజుల,విజయ,మంజుల, వార్డు సభ్యులు గ్రామపంచా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మారమ్మ ముత్యాలమ్మ విగ్రహప్రతిష్ఠాపనలో బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -ఆత్మకూర్ఎం

మండలంలోనిమోరిపిరాల గ్రామమదిరేచిన్నగూడెంగ్రామంలోమారమ్మ,ముత్యాలమ్మ విగ్ర ప్రతిష్ఠ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య పాల్గొని, శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బీర్ల ఐలయ్యను, స్థానిక ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ గ్రామ సర్పంచ్ సామ తిరుమలరెడ్డిని గ్రామ ప్రజలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులసేవలకు సలాం

నవతెలంగాణ -ఆలేరురూరల్



ఉదయం లేచిన నుండి మొదలు రాత్రి దాకా గ్రామ సేవలు మరువలేనివని గ్రామ సర్పంచులకు గ్రామపంచాయతీ కార్యదర్శులకు సలాం చేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే , జెడ్పీటీసీ కుడుదుల నగేష్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నేషనల్ పంచాయతీ అవార్డ్ కార్యక్రమం ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామ అభివృద్ధిలో మరింత మమేకం కావాలని పేర్కొన్నారు . అనంతరం సర్పంచులకు కార్యదర్శులకు షీల్డ్ బహూకరించి శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సలీం, సూపరింటెండెంట్ వెంకటరమణ ,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బక్క రాంప్రసాద్, సర్పంచులు నవ్య, పద్మ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,సమరసింహారెడ్డి ,పందిరి, జయమ్మ,పద్మ, లక్ష్మి,అనిత ,లావణ్య ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శులు రాహుల్ రెడ్డి ,మహేందర్ ,కనకరాజు ,మల్లేష్, స్వప్న ,శ్రీలత ,మీనా బాయ్, ఇందిరా ,తిరుమల చారి ,శ్రీకాంత్ రెడ్డి ,సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

గోశాల ఏర్పాటుకు భూమి పూజ

నవతెలంగాణ -మోటకొండూర్

మండలంలోని చాడ గ్రామంలో ఈరోజు శ్రీ సీతారామ భీమ లింగేశ్వర స్వామి గోశాల ఏర్పాటుకు చాడ గ్రామ ప్రజల సహకారంతో భూమి పూజ కార్యక్రమం చేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైళ్ల ఇందిరా సత్యనారాయణ రెడ్డి, గ్రామ సర్పంచ్ మల్లా ఎట్టమ్మ సిద్దులు ,మాజీ సర్పంచ్ సుదర్శన్ ,తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

- **జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**

నవతెలంగాణ -సూర్యాపేటకలెక్టరేట్



వేసవి కాలంలో చేపట్ట వలసిన ముందస్తు చర్యలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ తో కలసి ఎండ తీవ్రతలపై తీసుకొనె చర్యలను సంబంధిత శాఖల అధికారులతో ముందస్తు చర్యలపై సమావేశం నిర్వహించారు. అగ్నిమాపక సిబ్బంది పట్టణంలోని ప్రముఖ హోటల్లు, అపార్ట్మెంట్లు, షాపింగ్ కాంప్లెక్స్, మాల్స్, సినిమా హాల్లో అగ్ని ప్రమాద నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించాలని ,అగ్నిమాపక అధికారులకు ఆదేశించారు.అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు రెవెన్యూ డివిజన్ , మండలాలో, స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కల్పించ దానికి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు పనులు నిర్వహించే వద్ద షెడ్ నెట్స్ ఏర్పాటు చేయాలని, త్రాగునీటి వసతిని ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నప్పుడు పని వేళలను మార్చాలని కలెక్టర్ తెలిపారు. అత్యవసరం ఉంటే తప్ప తగు జాగ్రత్తలతో బయటకు రావాలని కలెక్టర్ అన్నారు. జన సమూహాలు అధికంగా ఉండే ప్రాంతాలను గుర్తించి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్, పంచాయతీ సెక్రెటరీలకు కలెక్టర్ ఆదేశించారు. ఎండాకాలంలో కూలీలు, కార్మికులు నిర్వహించే పని వేళలను మార్చుకోవాల్సిందిగా కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలలో మూగజీవాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు.నర్సరీ లలో కూడా మొక్కలకు షేడ్ నెట్ ఏర్పాటు చేయాలని, తగు వాటరింగ్ చేయాలని అన్నారు .ఎవెన్యూ ప్లాంటేషన్‌లలో చిన్న మొక్కల స్థానంలో పెద్ద మొక్కలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎండాకాలంలో త్రాగునీటి సరఫరా సమస్యలు తలెత్తకుండా చూడాలని, మిషన్ భగీరథ వాటర్ సరఫరా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ మోహన్ రావు, ఆర్డీవోలు వెంకారెడ్డి, రాజేంద్ర కుమార్, కిషోర్ కుమార్, డీఎఫ్ఓ సతీష్ కుమార్, జడ్పీ సీఈఓ సురేష్, డిపిఒ యాదయ్య, డిఆర్డిఓపిడి కిరణ్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో దేశంలో మతోన్మాదంపై పోరాడాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మండల కేంద్రంలోని భగత్ సింగ్ ,రాజ్ గురు , సుఖ్ దేవ్ ల 92వ వర్ధంతిని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక పాల కేంద్రం నుండి బస్ స్టాప్, దుర్గమ్మ గుడి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కాగడల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుగ్గ నవీన్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తన చిన్నతనంలోనే పోరాటం చేసిన విప్లవకారులు భగత్ సింగ్ ,రాజ్ గురు , సుఖ్ దేవ్ అని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తిని, దేశ స్వతంత్రం కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని యువత మతోన్మాదంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఎంఏ ఇక్బాల్, ఎస్ఎఫ్ ఐ నాయకులు నాయకులు దూపటి వెంకటేష్, దాస శంకర్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్న రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు భువనగిరి గణేష్,ఎలుగల శివ, వడ్డేమాన్ విప్లవ్, నాయకులు, మాధాని నవీన్,ఎక్బల్ దేవ్ భాస్కర్,బుగ్గ ప్రవీణ్, ఏదు సాయి కుమార్, గడ్డమీది ప్రశాంత్, దండు నాగరాజు,ఎర్ర రాజు, కంతి రాజ్ కుమార్, పుట్టల శ్రీరాం, మల్లేష్, మండల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు కందుల నాగరాజు,కంతి విక్రమ్ నాయకులు ధంతూరి రాజేందర్, అపోస్టల్,సాయిని కళ్యాణ్,కాముని ప్రణయ్,సాయి,కుమార్,చంద్రశేఖర్, సుర్జిత్,శివ కుమార్,వెంకటేష్,బాలు నాయక్,శవ నాయక్,చందు,రహమాన్ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : భగత్ సింగ్ స్ఫూర్తితో మోడీ ప్రభుత్వ ఫసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పి వై ఎల్ రాష్ట్ర కోశాధికారి బీజాడి కుమార్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సుంచు యాకూబ్, పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి గుండు నరేంద్రబాబు అన్నారు .గురువారం మండలంలోని మందనపల్లి గ్రామంలో భగత్ సింగ్ విగ్రహానికి కొవ్వొత్తులతో నివాళులు అర్పిస్తూ ప్రదర్శన నిర్వహించి పూలమాలలు వేసి జోహార్లు తెలిపి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పద్మ సుదర్శన్ ,రాచకొండ సీత , అంజయ్య ,శ్రీహరి, రమేష్ ,కృష్ణ ,భాస్కర్ ,శ్రీకాంత్ రెడ్డి , మధు ,గోపాల్ రెడ్డి ,నరసింహారెడ్డి ,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ పెన్షనర్స్ ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

తేదీ 25 మార్చ్ 2023 (తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్)రాష్ట్ర%శ్రీ% కమిటీ పిలుపుమేరకు ,రాష్ట్ర పెన్షనర్ల సమస్యల సాధన కోసం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి బాలరాజు మండల కేంద్రంలో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీ నాడు పెన్షనర్లకు (అన్ని జిల్లాలకు) పెన్షన్లు జమ కావాలని పేర్కొన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కడారు రమేష్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ లింగా అరుణ,సభ్యులు కాచరాజు జయప్రకాష్, పోలీ శంకర్ రెడ్డి, యమగాన్ని బుగ్గయ్య. బాలేశ్వర్ , .శకుంతల తదితరులు ఉన్నారు.

ఎయిడెడ్ జీతాలు ,పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని ధర్నా

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో గల జిల్లా ట్రెజరీ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యుఎస్పిసి స్టీరింగ్ కమిటీ సభ్యులు మిరియాల దామోదర్, మైలారం సత్తయ్య, పరిపూర్ణాచారి, తొంట సత్యనారాయణ, ముక్కెర్ల యాదయ్య ,ఎన్ లక్ష్మి నర్సింహారెడ్డి, ముస్కు వెంకట్ రెడ్డి, నాగాటి వెంకన్న లు మాట్లాడుతూ ఎయిడెడ్ ఉపాధ్యాయులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించబడలేదనారు. అనంతరం సంబంధిత డిటిఓ కార్యాలయంలో మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ భాస్కర్ ,ఏ వెంకటాచారి, బి లింగయ్య, నాగమల్లు, పి సత్తయ్య ,ఎస్ సుధర్శన్‌రెడ్డి ,ఏ సత్తిరెడ్డి ,బి మధుకర్ ,ఎలేందర్ రెడ్డి, కె రవికుమార్ ,ఏ సత్తిరెడ్డి, శ్రీరామ్, ప్రవీణ్ కుమార్ ,కె రవికుమార్, బి వెంకట్ రెడ్డి, డి బాల నర్సయ్య ,ఎం మమత ,జి బాలయ్య, కే కరుణాకర్, ఎస్ అనిల్ కుమార్, టి ఉప్పలయ్య, బొమ్మకంటి బాలరాజు, రమేష్ బాబు ,రవి వర్ధన్, ఏ ఎస్ శర్మ ,శ్రీశైలం ,కే శ్రీనివాసరెడ్డి, బి నర్సిరెడ్డి, ఏ సత్తయ్య, దుర్గాప్రసాద్, సోమయ్య పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వం రద్దు

- **ప్రజాస్వామ్య దేశ చరిత్రలో చీకటి రోజుగా మిగిలిపోతుంది**
- **యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

నవతెలంగాణ -భువనగిరిరూరల్



రాహుల్ గాంధీ పై పార్లమెంటులో అనర్హత వేటును తీవ్రంగా ఖండిస్తూ భువనగిరి పట్టణంలోని వినాయక చౌరస్తాలో డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులు దోచుకున్న వ్యక్తుల గురించి వాక్యాలు చేస్తే మోడీకెందుకు ఇబ్బంది కలుగుతుందని, రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని, ఈ చర్య మోడీ అమిత్ షా నియంతృత్వానికి నిదర్శనం అన్నారు. రాహుల్ గాంధీ పై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికి, భావ ప్రకటన స్వేచ్ఛకు గొడ్డలిపెట్టు లాంటిది అన్నారు. దేశ ఐక్యత - ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ "భారత్ జోడో యాత్ర" చేపట్టడం పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుంటే, రాహుల్ గాంధీకి వస్తున్న ప్రజాదరణ ను చూసి ఓర్వలేక, ఇలాంటి చర్యలకు పాల్పడినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, టిపిసిసి కమిటీ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, జిల్లా నాయకులు నచ్చు నాగయ్య యాదవ్, బీసుకుంట్ల సత్యనారాయణ, పాశం శివానంద్, పడిగల ప్రదీప్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, నానం కృష్ణ గౌడ్, సలావుద్దీన్, చుక్క స్వామి, వెంకటేష్ యాదవ్, మహేష్ యాదవ్, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధికి సర్పంచుల పాత్ర కీలకం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్


దేవరకొండ

నవతెలంగాణ-దేవరకొండ

గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి సర్పంచుల పాత్ర కీలకమని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ స తత్ వికాస్ పురస్కార్ అవార్డు 20- 23 సంవత్సరానికి మండలంలో కొండ భీమనపల్లి, పడమటి పల్లి ,మడమడక, పెద్ద తండా, కా చారం, ఇదంపల్లి ,మర్రి చెట్టు తండా, రత్యా తండా, మైనంపల్లి, దుబ్బ తండా, కర్నాటిపల్లి, పాతలావత్ తండా, ఎల్లారెడ్డి బావి, కొమ్మేపల్లి ,గ్రామ పంచాయతీలకు వచ్చిన అవార్డులను పంపిణీ చేశారు. ఈ


మునుగోడు

సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్ ,సర్పంచుల ఫోరం అధ్యక్షులు నేనావత్ శ్రీను నాయక్ ,ఎంపీడీవో శర్మ, ఎం పి ఓ. సి. వి. ఎన్ రావు ,మండలంలోని సర్పంచులు ,ఎంపీటీసీలు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు :గ్రామాల అభివృద్ధి లో ఉత్తమ ఫలితాలు సాధించిన సర్పంచ్, కార్యదర్శులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ స్టేట్ వికాస్ పురస్కారంకు ఎంపికైన మునుగోడు నియోజకవర్గం ఆరు మండలాలలోని గ్రామపంచాయతీల సర్పంచులకు కార్యదర్శులకు ఎంపీటీసీలకు శుక్రవారం స్థానిక సత్య ఫంక్షన్ హాల్‌లో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శాలువాతో సన్మానించి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం జెడ్పిటిసి వీరమల్ల భానుమతి, ఎంపీపీలు కర్నాటి స్వామి యాదవ్, పల్లె కళ్యాణి రవి కుమార్, గుప్త ఉమాదేవి, ఎంపీడీవోలు, ఎంపిఓలు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

చింతపల్లి : గ్రామాల అభివృద్ధితోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేస్తున్నారని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ పంచాయతీ అవార్డులను అందజేత కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్, చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు,మండల సర్పంచ్లు, ఎంపీడీఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : జాతీయ గ్రామపంచాయతీల అవార్డుల ప్రధానోత్సవం సందర్భంగా శుక్రవారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో మర్రిగూడ మండలంలోని 15 గ్రామ పంచాయతీలు 9 రంగాలకు


మిర్యాలగూడ

సంబంధించిన 27 అవార్డులను సొంతం చేసుకున్నాయి. ఇందులో ఒక్క లెంకలపల్లి గ్రామపంచాయతీకి ఐదు అవార్డులు రావడంతో లెంకలపల్లి సర్పంచ్ పాక నగేష్ యాదవ్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ అవార్డులను ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పలు గ్రామాల సర్పంచులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, ఎంపీడీవో జే వెంకటేశ్వరరావు, ఎంపీ ఓ ఝాన్సీ, మండల ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : కేతేపల్లి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కార్యదర్శిలకు శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే


కేతపల్లి

చిరుమర్తి లింగయ్య జాతీయ పంచాయతీ అవార్డులను అందజేశారు. జాతీయ పంచాయతీ అవార్డులకు ఎంపికైన పలువురు సర్పంచ్లను, కార్యదర్శులను ఎమ్మెల్యే సన్మానించి అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కుప్పల ప్రదీప్‌రెడ్డి, బీ ఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చండూర్ : చండూరు మండలం లోని చామలపల్లి గ్రామ సర్పంచ్ ముడిగ ఎర్రన్న యాదవ్ కి జాతీయ పంచాయతీ రాజ్ ఉత్తమ సర్పంచ్ అవార్డును శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అవార్డును మునుగోడులో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కళ్యాణి, ఎంపీడీవో యాకూబ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి :గ్రామాలలో ప్రజలకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమస్యలను గుర్తించి వెంటనే సమస్యలను గుర్తించి సేవలందించినట్లయితే వారికి మంచి గుర్తింపు వస్తుందని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతాత్ వికాస్ పురస్కార్ జాతీయ పంచాయతీ అవార్డులు ఎంపీ 2022 సంవత్సరం సందర్భంగా గ్రామాల్లో ప్రజలకు మంచి సేవలు అందించినటువంటి కొండమల్లేపల్లి, గుమ్మడవెల్లి ధోనియాల, చింతకుంట్ల, కోర్రోని తండా, కోల్ ముంతల్ పహాడ్, కేశ్య తండా ,చెన్నంనేనిపల్లి, రాముని గుండ్ల తండ్ల ,కుర్ర తండా, గంజిలాల్ తండా, ఆంబోతు తండా, గ్రామాల సర్పంచులకు గ్రామ కార్యదర్శులకు ప్రథమ ,ద్వితీయ, తృతీయ, అవార్డులను అందజేసి ఘనంగా


మర్రిగూడ

సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజ్ రెడ్డి ,ఆయా గ్రామాల సర్పంచులు కుంభం శ్రీనివాస్ గౌడ్, గుండబోయిన లింగం యాదవ్ ,శాంత వెంకటరెడ్డి, జ్యోతి దసురు నాయక్, ఈవో వీరబాబు మరియు ఆయా గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ఏటా గ్రామ పంచాయతీలకు కేంద్రం ఇచ్చే అవార్డుల ఎంపిక కోసం ఈ ఏడాది నుంచి కొత్త పద్ధతిని అమలు చేశారు గతేడాదిదాకా రాష్ట్ర ప్రభుత్వం పలు గ్రామ పంచాయతీ పేర్లను అవార్డుల కోసం కేంద్ర పంచాయతీ రాజ్


పెద్దవూర

శాఖకు పంపిస్తూ ఉండేది. ఈ ఏడాది నుంచి ఆన్ లైన్ లో అవార్డుల కేటగిరీలకు సంబంధించిన ప్రశ్నలకు ఆన్సర్లను గ్రామ పంచాయతీ సెక్రటరీల నుంచి సేకరించింది ఆ ఆన్సర్ల ప్రకారం ఆన్ లైన్ లోనే ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డుల ఎంపికను నిర్వహించార 09 కేటగిరీల్లో అవార్డులు ఇచ్చింది పేదరికం, జీవనోపాధి, హెల్త్, చైల్డ్ అండ్ ఉమెన్


చండూర్

ఫ్రెండ్లీ, డ్రింకింగ్ వాటర్, శానిటేషన్, గ్రీనరీ, స్వయం సమృద్ధి, సోషల్ సెక్యూరిటీ వంటి అంశాలలో పంచాయతీల పనితీరును అంచనా వేసి అవార్డులు అందచేస్తున్నారు. పనితీరును బట్టి పంచాయతీలకు అవార్డులు అందజేశారు మండలంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మండలంలోని 13 గ్రామ పంచాయతీలను ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపిక చేసింది మండలంలో 26 పంచాయతీలుండగా ఇందులో పల్లెప్రగతి కార్యక్రమంలో పారిశుధ్యం, తదితర కార్యక్రమాల్లో మంచి ప్రతిభ కనబరిచిన పంచాయతీలకు ర్యాంకింగ్ ఇచ్చారు వారందరికీ ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి,ఎంపీడీఓ విజయకుమారీ సర్పంచులను ఘనంగా సన్మానించారు ఇందులో పెద్దగూడెం పెద్దవూర, పర్వేదుల, వెల్మగూడెం పోతునూరు, కొత్తలూరు ఉట్లపల్లి, కుంకుడు చెట్టు తండ చెట్టుతండ, చింతపల్లి బట్టుగూడెం తెప్పలమడుగు నాయినవాని కుంట తండ పంచాయతీలు ర్యాంకులు సాధించాయి ఈ సర్పంచులను ఘనంగా సన్మానించారు సర్పంచులు కూన్ రెడ్డి మల్లారెడ్డి, రావుల శ్రీను నడ్డిలింగయ్య,తుమ్మ దుర్గమ్మ,దండ మనోహర్ రెడ్డి,ఎంపిటిసిలు పూలమాల కృష్ణారావు రమావత్ శాంత కార్యదర్శులు డాకు నాయక్, విజయ్ కుమార్, నాగిరెడ్డి, రవీందర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మి, రాధా, పావని తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : గ్రామాల అభివృద్ధికి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ పంచాయతీ అవార్డులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపిపి నూకల సరళ హనుమంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయ సింహారెడ్డి, పీఏసీఎస్ అలగడప చైర్మన్ వి.రామకృష్ణ యం.పి.డి.వో. జ్యోతి లక్ష్మి , మండల పంచాయతీ అధికారి కె.మాధవ రెడ్డి యం.పి.టి.సి.లు, గౌరవ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఉపాది హామీ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండలంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో దీన్ దయాళ్ జాతీయ పంచాయతీ మండల స్థాయి అవార్డు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.మిర్యాలగూడ నియోజకవర్గంలో ఆగా మోత్కూర్, తోపుచర్ల,గుర్రప్పగూడెం,పాములపాడు, పోరెడ్డి గూడెం, గ్రామాలకు ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు అభివృద్ధి చేసిన


మాడుగులపల్లి

కార్యక్రమాలకు ప్రతిఫలంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన జాతీయ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిం కార్యక్రమంలో తదనంతరం ఆయా గ్రామాల సర్పంచులకు, కార్యదర్శులకు ఎంపీడీవో జితేందర్ రెడ్డి,ఎంపీపీ పోగుల శ్రీవిద్య రాజు శాలువాలు కప్పి ఘనంగా వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మోషన్


కొండమల్లేపల్లి

అలీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, ఎంపీపీ ముఖ్య సలహాదారుడు పోకల రాజు, సర్పంచులు ఆగా అఫ్జల్, మంగ యాదయ్య, కర్ర వనమ్మ ఇంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నాగిరెడ్డి, సతీష్ రెడ్డి,సునీత, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

కిడ్నాప్ చేసిన వ్యక్తిపై చర్యతీసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ

ఆస్తి కోసం తన కూతురును, మనమరాలిని కిడ్నాప్ చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గోలి నర్సింహా విలేకర్ల సమావేశంలో తెలిపారు. శుక్రవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అపూర్వారావును కలిసి పిర్యాదు చేశారు. మునుగోడు మండంలం పులిపలుపుల గ్రామానికి చెందిన గోలి నర్సింహా కూతురు గౌతమి, మనుమరాలను మాగ్రామానికి చెందిన బొలుగూరి నర్సింహా మాయ మాటలు చెప్పి మోసం చేసి కిడ్నాప్ చేశాడని పిర్యాదులో పేర్కోన్నారు. తన కూతరు బద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాటి నుంచి తన కూతురుతో కల్సి ఉంటుందని తెలిపారు. నర్సింహా తన కూతురు వద్ద ఉన్న నగదు, బంగారం కాజేయడం కోసం ఈనెల 5న మాయ మాటలు చెప్పి తల్లీ కూతురును కిడ్నాప్ చేశాడని పేర్కొన్నారు. మునుగోడు పోలీసులకు పిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు తప్ప నర్సింహాను అరెస్టు చేయడం లేదని తెలిపారు. నర్సింహా హైదరాబాద్లో అనేక రకాల మోసాలకు పాల్పడుతున్నాడని హయత్ నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు.

నరసింహారావుకు మాతృవియోగం

నవతెలంగాణ-నకిరేకల్



ఆర్యవైశ్య సంఘం నకిరేకల్ పట్టణ అధ్యక్షులు వీర్లపాటి నర్సింహరావు మాతృమూర్తి వీర్లపాటి ఉప్పమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం టీఎస్ డీడీసీ ఎఫ్ఎమ్ చైర్మెన్ సోమ భరత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పుజర్ల శంబయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన వెంట నాయకులు కందగట్ల వాసు, ఎండీ. యూసుఫ్, బీరవోలు ఉపేందర్, పందిరి సతీష్ ఉన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ, మండలశాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఈ నెల 28 న జరుగబోయే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చిట్యాలలోని ఆయన నివాసంలో పార్టీ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల ఆది మల్లయ్య, మండల అధ్యక్షులు ఆవుల ఐలయ్య, నాయకులు కొలను వెంకటేష్, సుంకరి యాదగిరి, కూరెళ్ళ లింగస్వామి కల్లూరి మల్లారెడ్డి, మర్ల రామిరెడ్డి ఉప్పల్ రెడ్డి, మేండే సైదులు, జిట్టా చంద్రకాంత్, గుండెబోయిన సైదులు, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, దాసరి నరసింహ, కాకులారం బోర్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మహిళల ఫుట్‌బాల్ పోటీలకు ఉమ్మడి నల్లగొండ క్రీడాకురులు

నవతెలంగాణ-నల్లగొండ

ఈనెల 28 నుండి వచ్చే నెల 5 తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలోని అమృత్ సర్‌లో జరిగే జాతీయ సీనియర్ మహిళల ఫుట్బాల్ టోర్నమెంటుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన నలుగురు క్రీడాకారిణిలు బాణావత్ మౌనిక, దండిగ విదిత, సంధ్ర మాధవి, మద్దినాల లావణ్యలు ఎంపికయ్యారని జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు శుక్రవారం తెలిపారు. గత నెల రోజులుగా నిజామాబాద్‌లో జరిగిన శిక్షణ శిబిరంలో అద్భుతంగా ఫుట్బాల్ క్రీడను ప్రదర్శించడం ద్వారా నలుగురు సెలక్ట్ అయ్యారని పేర్కొన్నారు. తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఫల్గుణకి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

వందశాతం పన్నువసూలు చేయాలి

నవతెలంగాణ-చండూర్

2022-23 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయడానికి వార్డుల వారీగా స్పెషల్ టీమ్‌లను కేటాయించి వసూలు చేస్తున్నట్టు చండూర్ మున్సిపల్ కమిషనర్ ఖాజామోహిద్దీన్ శుక్రవారం ప్రకటన తెలిపారు. కానీ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా 6 రోజుల గడువు ఉన్నప్పటికీ 59శాతం మాత్రమే వసూలు చేసినట్టు పేర్కొన్నారు. మిగతా 41 శాతం వసూలు చేయడానికి వార్డు వారీగా ఆస్తి పన్ను జప్తుల టీమ్‌లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆస్తులను జప్తు చేయకముందే పన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

ఉత్తమ పంచాయతీగా ఎంపికైన ఉప్పలంచ

నవతెలంగాణ-నకిరేకల్

జాతీయ పంచాయతీ అవార్డులలో భాగంగా శాలిగౌరారం మండలంలోని ఉప్పలంచ గ్రామపంచాయతీ మూడు విభాగాలలో ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. తిరుమలగిరిలో జరిగిన కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఉప్పలంచ సర్పంచ్ బండారు మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి కేవన్ చారిలను శాలువాలతో సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సలహాదారు గంటల శంకర్, ఎంపీడీవో ఆర్. లక్ష్మయ్య, ఎంపీఓ సుధాకర్ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్

నవతెలంగాణ-పెద్దవూర

మండలపరిధిలోని చిన్నగూడెం గ్రామానికి చెందిన నడ్డి ఇద్దయ్య, పద్మ దంపతుల కుమార్తె అనూష వివాహ వేడుకలు నాయినవాని కుంట గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహానికి పెద్దగూడెం సర్పంచ్ కూన్ రెడ్డి మల్లారెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ సర్పంచులు పవన్ కుమార్,మల్రెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నారు.

'ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవాలి'

● మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య

నవతెలంగాణ-కేతేపల్లి

దేశంలో, రాష్ట్రంలో మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య పిలుపునిచ్చారు. కేతేపల్లి మండలంలో స్థానిక మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలతో కలిసి శుక్రవారం హాత్ సే హాత్ జోడో యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ఆయన స్థానిక ముఖ్య నాయకులు,కార్యకర్తలతో పాటు విలేకరుల సమావేశంలో పాల్గొని నకిరేకల్ నియోజకవర్గంలో అధిష్టానం ఎవ్వరికి ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చిన తన వంతు సహకారం అందిస్తూ, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి కార్యదర్శి కోట పుల్లయ్య, కిసాన్ సెల్ రాష్ట్ర కో- ఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్, రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు మహమూద్, యూసుఫ్, జాని, కేతేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ముత్తయ్య , ఓ బి సి సెల్ మాజీ నల్లగొండ అధ్యక్షులు వనమాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్‌దేవ్‌ల 92 వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడారు. భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో విద్యార్థులు విద్యా వ్యతిరేక విధానాలపైన అవలంబిస్తున్న పాలకులపై పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మ గాంధీ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ నాయకులు డేగ మల్లేశం, ప్రేమ్ కుమార్, లింగరాజు, హరిదాస్, తిరుపతి, రాజన్న, రవీందర్, వినీత్, శ్రీకాంత్, సందీప్, కుశల్, దిలీప్, ప్రశాంత్, అశోక్, యువరాజ్, గోపి, నాగరాజు, వెంకటేష్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గాయం సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆయన కూతురు మల్లు అజిత ఏసీరెడ్డి దంపతులు శుక్రవారం వృద్ధ అనాథాశ్రమంలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమ తాతయ్య నానమ్మ గాయం వెంకట్ రెడ్డి కమలమ్మ జ్ఞాపకార్థం ముకుందాపురం గ్రామ సమీపంలో గల ఇందిరా వృద్ధ అనాథాశ్రమంలో అనాథలకు అన్న దానం చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గాయం పద్మ ప్రణవి, జయ కీర్తన్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష

● డీఎస్పీ నాగేశ్వరరావు

నవతెలంగాణ-దేవరకొండ



మద్యం సేవించి వాహనాలు నడిపితే చాలన్‌తో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని దేవరకొండ డీఎస్పీ ఎం. నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో మద్యం సేవించి పట్టుబడ్డ వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రమాదాల నివారణ లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 40 మందికి వారి బంధువుల, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రమాదాలు బారిన పడకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీఐ పరుష రామ్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఇంచార్జి ఆర్ఐ.సతీష్, దేవరకొండ టౌన్ ఎస్ఐ సతీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు కేసీఆర్

నవతెలంగాణ-మర్రిగూడ

నిత్యం రైతుల కోసం పరితపించే రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కురిసిన వడగండ్ల వానతో వేల ఎకరాలలో పంటను నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి పదివేల రూపాయలు నేరుగా రైతుల ఖాతాలో జమ అయ్యే విధంగా ఆదేశాలు జారీ చేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.

దేవరకొండ పట్టణం వ్యాపార రంగంలో అభివృద్ధి

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ పట్టణం అన్ని వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని దిండి రోడ్డులో రాఘవేంద్ర ఉడిపి హోటల్‌ను ఆయన ప్రారంభించారు. ప్రజలకు రుచికరమైన ఆహార పదార్థాలను అందించి మంచి పేరు తెచ్చుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్ ,బి ఆర్ ఎస్ చందంపేట మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, ఎంపీడీవో రాములు నాయక్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మల్లారెడ్డి, నేనావత్ శ్రీను నాయక్, గిరి ,నిర్వాహకులు నర్రా రామలింగారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

హలో బీసీ..చలో పార్లమెంట్‌ను విజయవంతం చేయాలి

● బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజి

నవతెలంగాణ-దామరచర్ల

జనాభా దామాషా ప్రకారం బీసీలకు చట్టసభల్లో 60 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లును తక్షణమే పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 3,4 తేదీల్లో చేపట్టబోయే హలో బీసీ చలో పార్లమెంటు ముట్టడిని బీసీ లందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లేపల్లి అంజి పిలుపునిచ్చారు. దామరచర్లలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అడగకముందే అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించి మరి బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించండి అని రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. బీసీల రిజర్వేషన్ కల్పించాలని, తదితర సమస్యలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు డి లక్ష్మీనారాయణ, బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు జనార్ధన్ గౌడ్, పల్లగొర్ల మోదీ రాందేవ్, కారింగుల నరేష్‌గౌడ్, హరిశంకర్ గౌడ్, పవన్, సాయి, సైదరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హిందీ భాషా వినియోగాన్ని పెంపొందించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్రీయ భాష హిందీ రోజు వారి వినియోగాన్ని పెంపొందించాలని, ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా హిందీలో అమలు చేయాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్,బ్యాంకర్ల నల్గొండ పట్టణ అధికార భాషా కమిటీ సభ్యులు ప్రశాంత్ కుమార్ బరియార్ కోరారు. బ్యాంకర్ల నల్గొండ పట్టణ అధికార భాషా అమలు కమిటీ 19వ అర్ధవార్షిక సమావేశం శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, నల్గొండ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, కార్పొరేషన్లు, బ్యాంకులు, వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు ,బీమా కంపెనీలు, వివిధ కార్యాలయాల్లో రాష్ట్రీయ భాష హిందీ వినియోగాన్ని అమలు చేసేందుకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్బిఐ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు జీతాలు సకాలంలో చెల్లించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

పారిశుధ్య కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలని,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వారికి వర్తింప చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మరికంటి శ్యామ్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడారు. .ఈ కార్యక్రమంలో వారి వెంట పాల్వాయి సందీప్, మల్లెపాక లక్ష్మణ్,ఇమ్మడి శ్రీకాంత్, బొంకూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల జీతాలను వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయితీ కార్మికుల జీతాలను వెంటనే చెల్లించి వారి న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కమిటీ అధ్యక్షుడు గోలి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు బీజేపీ ఎస్సీ మోర్చా ఆ ధర్వర్యంలో పంచాయితీ కార్మికులతో కలిసి నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొరివి శంకర్, దళిత మోర్చా మండల అధ్యక్షులు ఏర్పుల లింగస్వామి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెబోయిన రమేష్, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ నడిపల్లి శ్రవణ్ కుమార్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మునుకుంట్ల గణేష్, అధ్యక్షులు పాలకూర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కేతేపల్లి

కేతేపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన గద్దపాటి సైదులు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. అతని మృతదేహంపై నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూల మాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మండల అధ్యక్షులు మారం వెంకట్‌రెడ్డి, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రషీద్, గ్రామ సర్పంచ్ కట్ట శ్రవణ్‌కుమార్, వార్డ్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల ఆహారంతోనే ఆరోగ్యం

సీడీపీఓ లావణ్య కుమారి

నవతెలంగాణ-మర్రిగూడ

నిత్యం చిరుధాన్యాలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకోవడం మూలంగా ప్రజల ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ లావణ్య కుమారి అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండలంలోని దామేర భీమనపల్లి, భీమ్లా తండా, నామపురం, ఇందుర్తి, కొట్టాల, అంగన్‌వాడీ కేంద్రాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దామెర భీమనపల్లి ఎంపీటీసీ సిలువేరు విష్ణు, మేటి చందాపురం సర్పంచ్ లక్ష్మీప్రసన్న, ఐసీడీఎస్ సూపర్వైజర్స్ యశోద, పద్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, గ్రామ పెద్దలు పాలింతలు గర్భిణి స్త్రీలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేతనాల పెంపు కోసం నిరసన

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీలోని పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడి గుంట సాయన్న, బిజెపి పట్టణ అధ్యక్షులు పలస శ్రీను, ఎస్సీ మోర్చ నాయకులు చినేని జానీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు

బీజేపీ పాలిత ప్రాంతాల్లో బీఆర్ఎస్ పథకాలు అమలు చేయాలి

నవతెలంగాణ-పెన్ పహాడ్

కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలను బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లో అమలు చేయాలని అక్కడి ప్రజలు కోరుతున్నారని, మోడీ సొంత రాష్ట్రం అయిన గుజరాత్‌లో పెన్షన్ 600 రూపాయలు మాత్రమే అని ఎంపీపీ నెమ్మాది భిక్షం తెలిపారు. మండల పరిధిలోని దుపహడ్ గ్రామంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షులు జడ వీరయ్య, జిల్లా నాయకులు మామిడి అంజయ్య, మండల యూత్ అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల సోమయ్య, బజారయ్య మండల నాయకులు పొదిల నాగార్జున, దంతాల వెంకన్న, రవీందర్ నాయక్, బొల్లు లింగయ్య, కత్తి ఉపేందర్, అరవింద్, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రవి యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రాష్ట్రం ఏర్పడ్డాకే గ్రామాల్లో అభివృద్ధి

- ఎంపీపీ సుధాకర్ గౌడ్

నవతెలంగాణ -బీబీనగర్

రాష్ట్రం ఏర్పడ్డాకే రాష్ట్రంలో గ్రామపంచాయతీలు అభివృద్ధి దిశగా ప్రయాణిస్తున్నాయని ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్ అన్నారు, శుక్రవారం నాడు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ స్థాయిలో అవార్డులకు ఎంపికైన గ్రామపంచాయతీలకు అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దేశవ్యాప్తంగా జాతీయ స్థాయి అవార్డు పురస్కారం ఎంపిక కోసం దేశంలో ఉన్న రెండు లక్షల 50 వేల గ్రామపంచాయతీలో గాను కేవలం 36వేల గ్రామపంచాయతీ లే పురస్కారానికి ఎంపిక కావడం అందులోనూ తెలంగాణ రాష్ట్రం నుండి 12,500 గ్రామ పంచాయతీలకు గాను 9,000 గ్రామపంచాయతీలు ఎంపిక అయినట్లు తెలిపారు, ఇది తెలంగాణ అభివృద్ధికి నిదర్శనంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోలిప్రణిత పింగల్ రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గోరకంటి బాలచందర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మంచాల రవికుమార్, తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, స్థలాలివ్వాలి

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ- భూధాన్‌పోచంపల్లి

వికలాంగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి అని ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు శుక్రవారంవికలాంగుల హక్కుల జాతీయ వేదిక పోచంపల్లి మండల కమిటీ సమావేశం అధ్యక్షులు ఏర్పుల శివయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు పోచంపల్లి మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి ఇప్పటికి కూడా ఇవ్వడం లేదు వికలాంగులకు వెంటనే ఇవ్వాలి ఇళ్లస్థలాలు ఉన్నవారికి ఐదు లక్షలు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేయాలని, ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పోచంపల్లి మండల, టౌన్ నూతన కమిటీలు ఎన్నిక

మండల అధ్యక్షులుగా ఏర్పుల శివయ్య ఉపాధ్యక్షులు దోర్నాల పారిజాత మరో ఉపాధ్యక్షులుగా వీరమల్ల రామచంద్రం ఉపాధ్యక్షులుగా పి వెంకటేశం ప్రధాన కార్యదర్శిగా చుక్క నరేష్, సహాయక కార్యదర్శులుగా కాసుల మల్లేశం,లంగూర్ జంగయ్య, మధు కోశాధికారి కృష్ణ స్వామి, పోచంపల్లి మున్సిపాలిటీ గౌరవ అధ్యక్షులుగా ఆనంద్ అధ్యక్షులు దేవరయ్య బిక్షపతి, ఉపాధ్యక్షులుగా భువనగిరి అంజనేయులు, కొండ శ్రీనివాస్, సంకర రవీందర్, పట్టణ ప్రధాన కార్యదర్శిగా అందే శేఖర్, సహాయక కార్యదర్శిగా వంగూరి నరసింహ ,డబ్బీక్యూర్ జగన్,కోశాధికారి ఆడెపు సిద్ధులను ఎన్నుకున్నారు. యాదగిరిగుట్ట ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్ అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్ ఆధ్వర్యంలో పోచంపల్లి బై అండ్డై సహకారంతో వికలాంగులకు ఉచిత బస్ పాస్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పి. కిష్టయ్య, జె. పద్మ, ఏ. సుజాత, పి. శివకళ, బి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాలతో రోగ నిరోధక శక్తి

నవతెలంగాణ-పెన్ పహాడ్

చిరు ధాన్యాలతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అంగన్‌వాడీ సూపర్ వైజర్ ఉపేంద్ర అన్నారు. మండల పరిధిలోని మాచారం గ్రామ ఆవాసం అనిరెడ్డిగూడెంలో అంగన్‌వాడీ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిరు ధాన్యాలను బాలింతలకు, పిల్లలకు, గర్భిణులకు చిరుధాన్యాలను అంగన్‌వాడీ టీచర్ సత్యవాణితో అందించి వాటి వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కవిత, గర్భిణీలు, బాలింతలు లత, మేఘన, పూజిత, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : చిరు దాన్యాలు తినడం వలన రోగనిరోధక శక్తి పెరిగి మంచి ఆరోగ్యంతో ఉండవచ్చునని అంగన్వాడీ సూపర్ వైజర్ నాగరాణి అన్నారు. మండలంలోని కీతవారిగూడెం అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరనారాయణ, అంగన్వాడీ టీచర్స్ మల్లమ్మ, సైదమ్మ, నారాయణమ్మ, ఆశా కార్యకర్తలు రాంబాయి, సుధా, ఈశ్వరమ్మ కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన రంజాన్ మాసం

- నెల రోజుల పాటు ఉపవాసాలు
- మండుటెండల్లో ఉపవాస దీక్షలు
- కళకళలాడుతున్న మసీదులు
- సందడిగా మారిన హరీస్ సెంటర్లు
- పరమ పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన మాసం-మంత్రి జగదీశ్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ముస్లింల పవిత్ర రంజాన్ మాసం ప్రారంభంతో శుక్రవారం ముస్లింలు ఉపవాస దీక్షలు చేపట్టారు. గురువారం సాయంత్రం నెలవంక కనిపించడంతో రంజాన్ మాసం ప్రారంభమైంది.హిజ్రీ ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం షాబాన్ మాసం ముగిసి చంద్ర దర్శనంతో ముస్లింలు రంజాన్ లోకి అడుగు పెడతారు. నెల రోజుల పాటు రంజాన్ మాసంలో ఉంటారు. ఆ నెల రోజుల పాటు ప్రార్థనలు, దీక్షలో ముస్లింలు నిమగ్న మవుతారు.రంజాన్ మాసం ప్రారంభమైనట్లుగా మసీదులలో సైరన్లు మ్రోగాయి. దీంతో రంజాన్ చాంద్ ముబారక్ అంటూ చిన్నలు, పెద్దలు ఆనందంతో కేరింతలు కొట్టారు.ముస్లిం కుటుంబాలలో ఆనందోత్సవాలు వెల్లువెత్తాయి. పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. రాత్రి తరావీహ్ నమాజ్ సందర్భంగా జిల్లాలోని పలు మసీదుల వద్ద సందడి నెలకొంది. సూర్యోదయానికి ముందు నుండే ఉపవాస దీక్షలు చేపట్టారు. ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో జరుపు కునేందుకు ముస్లింలు సన్నద్ధమయ్యారు. ఉపవాసలతో పాటు ప్రత్యేక ప్రార్థనల కోసం ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రంజాన్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వ వివిధ శాఖలు ఏర్పాట్లలో నిమగ్న మయ్యాయి.రంజాన్ లో అత్యధికంగా వినియోగించే ఖర్జూరం,ఇతర పండ్ల విక్రయాల కోసం వ్యాపారులు సిద్ధమయ్యారు. రంజాన్ వంటకంగా భావించే హలీం,హరిస్ విక్రయాలకు వ్యాపారాలతో పాటు చిన్న చిన్న హోటల్లు, కూడళ్ల వద్ద కూడా ప్రత్యేక దుకాణములు సిద్ధమయ్యాయి. అమీర్ అయినా గరీబ్ అయినా ఎంతో ఆర్భాటంగా జరుపుకునే పండగ రంజాన్. షాపింగ్ కోసం , దుస్తులు ,గృహాలంకరణ షాపులు కొత్త స్టాక్ తో దర్శనమిస్తుంటాయి.

రంజాన్ నెల వంక తో.....

హిజ్రీ ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం షాబాన్ మాసం ముగిసే చంద్ర దర్శనంతో ముస్లింలు రంజాన్ లోకి అడుగు పెడతారు. నెల రోజుల పాటు రంజాన్ మాసంలో ఉంటారు. ఆ నెల రోజుల పాటు ప్రార్థనలు, దీక్షలో ముస్లింలు నిమగ్నమవుతారు. రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముస్లిం సోదరులు రాత్రి ఈశా నమాజ్ తర్వాత తరావీహ్



నమాజ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ నెలవంక కనిపించిన రాత్రి నుండి ప్రారంభించి నెల రోజుల తర్వాత తెల్లారి పండగ చేసుకునే ముందు కనిపించే షవ్వాల్ నెలవంకను చూసి ప్రత్యేక ప్రార్థన లను నిలిపివేస్తారు.

పంచ సూత్రాలు.....

ఇస్లాం ధర్మానికి మూలస్తంభాలు లాంటి 5 సూత్రాలు ఉన్నాయి. వాటిలో మొదటిది.. అల్లాహ్ తో పాటు ప్రవక్త మహమ్మద్ పై విశ్వాస ప్రకటన. రెండోది... రోజుకి 5 సార్లు తప్పనిసరిగా నమాజ్ చేయడం. మూడోది..రంజాన్ నెలలో తప్పనిసరిగా దీక్షలు నిర్వహించడం. ఈ మూడింటిని పేద, ధనిక తేడా లేకుండా విధిగా ఆచరించాలి. ఇందులో ఎవరికి మినహాయింపు లేదు. ఇక నాలుగవది జకాత్.. తమ సంపాదనలో కొంత భాగం రెండున్నర శాతం రంజాన్ మాసంలో పేదలకు దానం ఇవ్వడం ఆనవాయితీ. ఐదవది హజ్ యాత్ర చేయడం. మగ,ఆడా తేడా లేకుండా అందరూ ఈ సూత్రాలను పాటించాల్సిందే. మహిళలకు అశుద్ధత ఉన్న రోజుల్లో నమాజ్, ఉపవాసాల మినహాయింపు ఉంటుంది.

నమాజ్ ప్రాధాన్యం....

నమాజ్ కు ఎంతో ప్రాధాన్యం. ముస్లింలు ప్రతిరోజు ఐదు సార్లు నమాజు చేయాల్సిందేనని ముస్లిం ప్రాథమిక సూత్రాలు ఫరజ్ చెబుతున్నాయి. అయితే ప్రతి నమాజులో ప్రాధాన్యం ఉన్న నమాజు ఫరజ్ తో పాటు ప్రాధాన్యం లేని నఫీల్ నమాజు కూడా కలగలిసి ఉంటుంది. తప్పనిసరిగా ఫరజ్,నఫీల్ నమాజ్ లు తప్పనిసరిగా చేయాల్సి ఉంటుంది. కాగా రంజాన్ లో మాత్రం కూడా నఫీల్ నమాజ్ కూడా ఫరజ్ నమాజ్ కంటే కూడా గొప్పదని ముస్లిం పండితులు చెప్తారు.

ప్రత్యేక నమాజులు

మసీదులకు తాళాలు వేయకుండానే రాత్రింబవళ్లు తెరిచి ఉంచుతారు. నమాజు లో ఇమామ్ ద్వారా ఖురాన్ ని పఠించడం పుణ్య కార్యాలు గా భావిస్తారు. మనిషిలో క్రమశిక్షణ ఐక్యత సర్వమానవ , సౌభ్రాతృత్వం, సహనం, దానగుణాన్ని పెంపొందించే మాసం రంజాన్.

సహర్- ఇఫ్తార్ ఉపవాస దీక్షలు.....

మండే ఎండలో ఉపవాస దీక్షలు ప్రారంభమవుతున్నాయి. ప్రధానంగా నడి ఎండలో వస్తున్న రంజాన్ మాసం తో ఉపవాస దీక్షలకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉంది. ఉపవాస దీక్షలు ప్రారంభించడానికి ముందు తెల్లవారు జామున నాలుగు గంటల ప్రాంతంలో సహర్ చేస్తారు. ఆ సమయంలోనే వండుకున్న ఆహారాన్ని తింటారు. ఆ తర్వాత దినమంతా పచ్చి మంచినీళ్లు కూడా ముట్టకుండా గడుపుతారు. సాయంత్రం ఏడు గంటల సమయంలో ఇఫ్తార్ కు ఖర్జూరం, ఫలాలు తిని ఈ దీక్ష విరమణ చేస్తారు. దీంతో ఓ రోజు దీక్ష పూర్తి అవుతుంది. ఆ తర్వాత మళ్లీ సహర్ వేళ వరకు రాత్రి సమయంలో తినడానికి ఎలాంటి నిబంధనలు ఉండవు. ధూమపానం, జర్దా, పాన్ వ్యసన దారులు సైతం వాటి జోలికి పోకుండా దీక్షను సాగిస్తారు. రంజాన్ మాసంలో వచ్చే చివరి 10 రాత్రులు 5 రాత్రులను లైలతుల్ ఖద్ర్ అంటారు.ఆ అయిదు రోజుల్లోనే ఏదో ఒక రాత్రి ఖురాన్ అవతరించినట్లు అల్లాహ్ నుండి ప్రవక్తకు సందేశం వచ్చిందని ముస్లింలు నమ్ముతారు. దాంతో బేసి సంఖ్యలో వచ్చే ఆ అయిదు రాత్రిలో ముస్లింలు మసీదులలో గడుపుతారు. 30 రోజుల దీక్ష అనంతరం ఈద్-ఉల్-ఫితర్ జరుపుకుంటారు.

మార్కెట్లు కళ కళ......

రంజాన్ మాసంలో అత్యధికంగా వినియోగించే ఖర్జూర పండ్లతో పాటు ఇతర పండ్లు ఫలాలతో ఇఫ్తార్ చేస్తారు. దానికోసం ముస్లింలు ఆయా ఫలాలను ఇఫ్తార్ కి ముందు మార్కెట్ నుండి తీసుకొచ్చి సిద్ధం చేసుకుంటారు. వివిధ అవసరాల నిమిత్తం గృహాలంకరణ వస్తువులు, ఇంటి ఫర్నిచర్ కొనుగోలు చేసి ఇండ్లను అందంగా తీర్చిదిద్దుకున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక ప్రార్థనలు ఖురాన్ పఠనం తో మసీదులు కల కలలాడగా... పండ్లు, ఫలాలు ,వస్తువులు, దుస్తులతో మార్కెట్లు కళకళలాడుతుంటాయి.

సందడిగా మారిన హరిస్ సెంటర్లు...

జిల్లా కేంద్రంలో ఈసారి అత్యధికంగా హరిస్,హలీమ్ సెంటర్లు వెలిశాయి.ఈసారి ప్రత్యేకంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హైదరాబాద్ కేటరర్స్ స్కిన్ లెస్ చికెన్ హరీస్ సెంటర్ ను నిర్వాహకులు స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ లోని పద్మశాలి భవన్ లోఏర్పాటు చేశారు. ఇందులో అన్ని రకాల చికెన్ స్టార్టర్స్, హైదరాబాద్ స్పెషల్ స్వీట్స్ లభిస్తాయి.

పరమ పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన మాసం... మంత్రి జగదీశ్‌రెడ్డి



సర్వమత సమ్మేళనానికి తెలంగాణా పెట్టింది పేరు అని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అభివర్ణించారు. గంగా, జమునా తహజీబ్ లకు ఈ ప్రాంతం ప్రత్యేక ఐకాన్ గా ఫరీడ విల్లుతుందని ఆయన పేర్కొన్నారు.రంజాన్ పర్వదినం ప్రారంభం సందర్భంగా శుక్రవారం నుండి ఉపవాస దీక్షలు చేపట్టనున్న ముస్లిం మైనారిటీలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. పరమ పవిత్రమైన ఖురాన్ గ్రంథం ఆవిర్భవించిన మాసంలో ముస్లిం సోదరులు చేపట్టే ఈ ఉపవాస దీక్షలు ఎంతో ఉన్నతమైనవని ఆయన కొనియాడారు. అటువంటి దీక్షలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఉపవాస దీక్షలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకొని మతసామరస్యాన్ని ప్రతిబింబించేలా రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవాలని మంత్రి జగదీష్ రెడ్డి ఆకాంక్షించారు.

నిష్ఠతో ఉపవాస దీక్షలు చేయాలి.....సీనియర్ ఇమామ్, జమైతుల్ ఉల్మా జిల్లా ట్రెజరర్ హాఫీజ్ ఖలీల్.



ముప్పై రోజుల పాటు ముస్లిం సోదరులు నిష్ఠతో రంజాన్ ఉపవాసాలు పాటించాలి. ఈ సమయంలో అధికంగా ఖురాన్ పఠించాలి. చేసిన పాపాలను క్షమించమంటూ అల్లా ని వేడుకోవాలి. ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఐదు పూటలా నమాజ్ లు చేయాలి.పట్టణంలోని 22 మజీద్ లలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రార్థనాలు నిర్వహిస్తున్నారు. ఈ మాసంలో ప్రతి ఒక్కరూ చేతనైనంత సహాయం పేదలకు చేయాలి.

'టీడీపీ బలోపేతానికి కష్టపడాలి'

నవతెలంగాణ-పెన్‌పహాడ్

టీడీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడాలని రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి రాధిక అన్నారు. ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో తెలుగు యువత పార్లమెంటు అధ్యక్షులు నాగేంద్రనాయుడుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలెవరూ అధైర్యపడద్దని అన్నారు. పార్టీ సభ్యత్వాల నమోదులో మండలం ముందు ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు శెట్టిపల్లి సైదులు, కార్యదర్శి రాయిరాల వంశీ, ఉపాధ్యక్షులు షేక్ ఆలీ, నాయకులు మల్లయ్య, ప్రవీణ్, సోమన్న, శ్రీను, హుస్సేన్, సైదులు, గోపయ్య, మట్టయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ కబడ్డీ దినోత్సవం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ కబడ్డీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నామా నరసింహారావు మాట్లాడారు. ఒక గ్రామీణ క్రీడా కబడ్డీ నేడు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పొంది ప్రో కబడ్డీ స్థాయిలో ముందుకు వెళ్లడం నిజంగా చాలా గర్వంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఒలింపిక్స్‌లో కూడా కబడ్డీ క్రీడను చూడొచ్చు అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి క్రీడాకారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులు వినయ్, సైదులు, ప్రేమ్ చంద్, రమేష్, నవీన్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

కాపుగల్లు పీహెచ్‌సీకి జాతీయ అవార్డు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కాపుగల్లుని జాతీయ నాణ్యతా ప్రమాణాల అవార్డు వరించిందని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఓ ప్రకటనలో శుక్రవారం తెలియజేశారు. కేంద్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశీలనలో 85.2 శాతంతో సూర్యాపేట జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ అవార్డు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్ర సిబ్బంది కృషితో, జిల్లా అధికారుల సహకారంతో సాధ్యమైనట్లు వారు తెలియజేశారు.

నోడల్ అధికారికి అవార్డు ప్రధానం

నవతెలంగాణ-మునగాల

రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నోడల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న లింగం రామకృష్ణ ఉత్తమ టిబీ నోడల్ పర్సన్ అవార్డు అందుకున్నారు. శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశ వ్ పాటిల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం చేతుల మీదుగా అవార్డులు స్వీకరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత రామకృష్ణ మాట్లాడారు. అవార్డు గ్రహీత రామకృష్ణను రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యెల్లా శ్రీ శైలం, హాస్పి టల్ ఉద్యోగులు, సిబ్బంది అభినందించారు.

ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ ర్యాలీ

నవతెలంగాణ -తిరుమలగిరి

ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమలగిరి ఆధ్వర్యంలో మండల పరిధిలోని చింతల కుంట తండా గ్రామం యందు ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన ,సర్పంచ్ జాటోతు రవి, సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చా నాయక్,కంటి వెలుగు క్యాంప్ డాక్టర్ సమతా రాణి, సూపర్ వైజర్ రామచంద్ర,లలిత, నర్సిహ్మారెడ్డి,నాగరాజు, వెంకటమ్మ,రజిత,ఉప సర్పంచ్ భాష నాయక్,ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం

నవతెలంగాణ - తిరుమలగిరి

సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్యను లారీ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నాడు మున్సిపల్ కేంద్రంలోని ఇమ్మడి సోమ నర్సయ్య నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్ అసోసియేషన్ నాయకులు సతీష్, మధు, ఉపేందర్, నాగయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన బింగి సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం సర్పంచ్ గుర్రం సత్యనారాయణ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మారెడ్డి రాజబహదూర్ రెడ్డి ఆర్థిక సహాయంతో 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పసుల అశోక్ యాదవ్, నాయకులు పసుల సుధాకర్, ఇరుగు వీరస్వామి, ఇరుగు వెంకన్న, షేక్ పాషా, అనంతుల మహేష్, లింగాల సతీష్, కుటుంబ సభ్యులు బింగి నాగయ్య తదితరులు ఉన్నారు.

క్షయ వ్యాధిని నిర్మూలించాలి

నవ తెలంగాణ -నూతనకల్

క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని మండల వైద్యాధికారిని డాక్టర్ ఆశ్రిత ప్రజలకు సూచించారు. గురువారం మండల కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం లో భాగంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆశ్రిత గారు, డాక్టర్ కరుణ సాగర్ తారమ్మ వెంకటరెడ్డి , హెల్త్ అసిస్టెంట్లు, ఆరోగ్య కార్యకర్తలు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ వర్థంతి

నవతెలంగాణ -ఆత్మకూరుఎస్


నేరేడుచర్ల

మండలంలోని ఏపూర్ గ్రామంలో భగత్ సింగ్ 92వ వర్థంతి సభ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వరికుప్పల మహేష్ అధ్యక్షతన నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సానబోయిన ఉపేందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ ,రాజ్ గురు,సుఖ్ దేవ్ లు చేసిన ప్రాణత్యాగం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీమండల కార్యదర్శి అవిరే అప్పయ్య అవిరే, వేణు, ఎల్లుట్ల నవీన్, సాయి, రవి హరికృష్ణ ,మహేష్ ,లింగయ్య, వెంకటయ్య ,నాగరాజు, మధుసూదన్ ,రాము, రఘు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని తుమ్మల పెన్ పహాడ్ లో గురువారం రాత్రి కలంచర్ల ఎల్లయ్య అధ్యక్షతన కొవ్వొత్తుల ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎల్ వై నల్లగొండ నాగయ్య మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ సుక్ దేవ్ 92వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కళంచెర్ల శీను, పోతురాజు ప్రతాప్ ,ఏఐకే మెస్ డివిజన్ కార్యదర్శి అలుగుబెల్లి వెంకటరెడ్డి, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క, లింగయ్య, మల్లయ్య, పల్లపు మల్లయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : భారత స్వాతంత్ర పోరాట స్ఫూర్తి ప్రదాత సర్దార్ భగత్ సింగ్ అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారంనేరేడుచర్లలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి వారోత్సవాలలో భాగంగా జరిగిన సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 92వ వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు, యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు, జిల్లా సమితి సభ్యులు గుండు వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, జిల్లా కౌన్సిల్ సభ్యులు అమరారపు పున్నయ్య, రవి చందర్, శ్రీనివాసరెడ్డి, వెంకటరమణ, జి కృష్ణ, సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర మహాసభకు తరలిన నాయకులు

నవతెలంగాణ-చివ్వెంల

హుస్నాబాద్ పట్టణంలో జరుగుతున్న గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఆరో మహాసభలకు శుక్రవారం మండలం నుంచి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య మాట్లాడుతూ భూస్వామ్య విధానం రద్దు దున్నేవానికి భూమి సాధించే వ్యవసాయక విప్లవం లక్ష్యంతో గ్రామీణ పేదల సంఘం సుదీర్ఘకాలంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ జిల్లా కార్యదర్శి భాషిపంగు సునీల్ , కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా కార్యదర్శి సుంకరి రమేష్ బాబు,ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ జిల్లా కార్యదర్శిభాషిపంగు సునీల్,ఎంపిటిసి కోడి బండ్డయ్య,పాలకూరి ఎల్లయ్య , ఉప్పుల మల్లయ్య , అనంతుల ఎల్లయ్య వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

లిక్కర్ కేసు కేవలం ఒక కుటుంబానికి సంబంధించినదే

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు

నవతెలంగాణ -చివ్వెంల

లిక్కర్ కేసు కేవలం ఒక కుటుంబానికి సంబంధించినదేనని,ఆ కేసుతో తెలంగాణ రాష్ట్రానికి కానీ , తెలంగాణ ప్రజలకు కానీ ఎటువంటి సంబంధం లేదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ క్యాంప్ ను బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావుప్రారంభించి మాట్లాడారు..ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల అధ్యక్షులు పేర్వాల లక్ష్మణరావు, మండల ప్రధాన కార్యదర్శి జంపాల వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు ఉపోజు వీరాచారి, ధరావత్ అశోక్ ,వార్డ్ మెంబర్ తండు సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు దండ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ మంజూరు చేయాలి

- **ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ**

నవతెలంగాణ-సూర్యాపేట

గత కొన్ని నెలలుగా ఈ కుబేర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ మంజూరు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నాయకులు ఎన్.సోమయ్య, ఎం.కృష్ణా రెడ్డి,ఆర్.లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ట్రెజరీ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా శాఖ తరపున పెండింగ్ బిల్లులన్ని మంజూరు చేయాలని చేపట్టిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. గత కొన్ని నెలలుగా ఉపాధ్యాయుల ఉద్యోగులకు రావలసిన డీఏ బకాయిలు, పిఆర్సి బకాయిలు, సరెండర్ వేతనములు, జిపిఎఫ్ అప్పులు, పార్ట్ ఫైనల్, ఫైనల్ పేమెంట్లు, ఎయిడెడ్ ఉపాధ్యాయుల మూడు నెలల వేతనాలు మంజూరు చేయకుండా ఈ కుబేర్ వద్ద పెండింగ్ లో ఉన్నాయని విమర్శించారు. ఆర్థిక సంవత్సరం పూర్తి కావస్తున్నందున తప్పకుండా ఈ నెల 28వ తేదీ లోపు బిల్లులన్నీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఎస్.అనిల్ కుమార్,పి.ముత్తయ్య,బిక్ష పతి, బివి.రావు, పి.శ్రీనివాస్ రెడ్డి, పి.వీరన్న, వెంకటేశ్వర్లు, జి.వెంకటయ్య, ఎస్‌కే.సుభాని, ఎం.దశరథ రామారావు,జే.యాక య్యటి. పూలన్ ,సిద్దిక్ పాషా,ఎస్.కే సయ్యద్,ఎం. కృష్ణ మూర్తి,వెంకటయ్య, మంగ,సుధాకర్ రెడ్డి, సింహాద్రి, వీరారెడ్డి,డి.యాదగిరి,క్రాంతి కుమార్,క్రాంతి ప్రభ పాల్గొన్నారు.

వికలాంగులకు ఎంఆర్ కిట్ల పంపిణీ

- **జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్**

నవ తెలంగాణ-సూర్యాపేట

జాతీయ మానసిక వికలాంగుల సాధికారత సంస్థ ద్వారా మానసిక వికలాంగులకు ఇస్తున్న ఎంఆర్ కిట్లను వినియోగించుకుని మానసిక వికలాంగులు మానసిక వృద్ధిలోకి వచ్చేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మానసిక వికలాంగులైన విద్యార్థులకు ఎంఆర్ కిట్లను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఎన్ ఐపిఐడి సంస్థ ప్రతినిధి రాజేందర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సూర్యాపేట జిల్లా కు అత్యధికంగా 65 మంది విద్యార్థులకు కిట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. ఒక్కొక్క కిట్ ధర 9721 లు వుంటుందని చెప్పారు.సమగ్ర శిక్ష వారి సహకారంతో విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమ్మిళిత సమన్వయ కర్త యర్రంశెట్టి రాంబాబు, సమ్మిళిత విద్యా రిసోర్స్ టీచర్లు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ, మహిళా బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ, మహిళా బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని, నూతన పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని టీఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం నియోజక వర్గ ఇన్‌చార్జి కత్తి ఉపేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30, 31వ తేదీలలో ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో జరిగే ధర్నాను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు గూడెపురి ఉపేందర్, సీనియర్ నాయకులు కత్తి రవీందర్, ఉపాధ్యక్షులు ఒగ్గు వీరయ్య, మాదిగ స్టూడెంట్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి సైదులు, ఒగ్గు గోపి, ఆరె ప్రభాకర్, ఒగ్గు జానీ, చింత జానయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

నవ తెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామం లో శుక్రవారం రైతు బంధు గ్రామ రైతు కో -ఆర్డినేటర్ అయిల ఉపేందర్ ఆధ్వర్యంలో అకాల వడగండ్ల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి పదివేల ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటించిన సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు ,జిల్లా మంత్రి వర్యులు జగదీశ్‌రెడ్డి , తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సీఎం కేసీఆర్ రైతు బాంధవుడని మరో మారు నిరూపితమైందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్ర శోభ శ్రీనివాస్, ఎంపీటీసీ కొర్ర ప్రవీణ్, ఉపసర్పంచ్ నాయిని మల్లయ్య యాదవ్, మాజీ సర్పంచ్ కూరపాటి అంజయ్య,గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు సోమయ్య, ప్రధాన కార్యదర్శి పొట్టి సురేష్ బిఆర్ఎస్ యూత్ సూర్యాపేట జిల్లా నాయకులు దయా యాదవ్,మండల నాయకులు బాకీ ఎల్లయ్య,భూపతి కొమురయ్య,నాయిని ఉపేందర్,కోటగిరి నరేష్ పెరుమాండ్ల పద్మ, వార్డు మెంబర్లు కోల మల్లేష్,నాయిని మహేష్,కోడిదల రాములు,పొట్టి స్వామి.కోఆప్షన్ మెంబెర్ కందుకూరి కాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.